తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice
వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
20-08-2026
గురువారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 193
PUBLISHED FROM HYDERABAD
పేజీలు-8 వెల:రూ.4 /-

తెలుగు దినపత్రిక
సిరి
People's Voice
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575



వ్యవసాయంలో స్థిరమైన ప్రగతికి

## పంటల వైవిధ్యీకరణ అవసరం

- సంప్రదాయ, ఉద్యాన, అధిక విలువైన పంటలు సాగు చేయాలి
- టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్
- రైతులు ఆధునిక పద్ధతులు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పిలుపు

**మహబూబ్‌నగర్, ఆగస్టు 19 (సిరి న్యూస్):** వ్యవసాయ రంగంలో రైతుల ఆదాయం పెరగాలంటే నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, అప్పుడే ఆదాయం పెరగడంతో పాటు స్థిరమైన వ్యవసాయాభివృద్ధి సాధ్యమవుతుందని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్ సూచించారు. బుధవారం

మిగతా 3వ పేజీలో..

టీజీఎస్పీడీసీఎల్‌లో భారీగా

## పెరిగిన విద్యుత్ డిమాండ్

- రికార్డు స్థాయిలో వినియోగం నమోదు
- 2026 ఆగస్టు 18 నాటికి 11,057 మెగావాట్ల విద్యుత్ వినియోగం
- గత ఏడాదితో పోలిస్తే గణనీయంగా పెరిగిన విద్యుత్ సరఫరా
- వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామన్న సీఎండీ

2




# సుడిగుండంలో రేవంత్ సర్కార్!



- నాలుగు వైపులా చుట్టుముడుతున్న వివాదాలు
- రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రోజురోజుకూ ముదురుతున్న వరుస చిక్కులు
- సొంత పార్టీ ఎమ్మెల్యేలు, సహచర మంత్రుల వ్యాఖ్యలతో ఇరకాటంలో పడ్డ సీఎం
- 93 లక్షల ఎకరాలను నిషేధిత 22(ఎ) జాబితాలో పెట్టడంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహజ్వాలలు
- నాలుగు నెలల క్రితమే సీఎంకు చెప్పానంటూ కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలతో విపక్షాలకు దొరికిన అస్త్రం
- రేవంత్ డబ్బులకు టికెట్లు అమ్ముకున్నారంటూ సీఎం గురువు చిన్నారెడ్డి సంచలన ఆరోపణలు
- కల్లు నెత్తికెక్కాయా అంటూ నిలదీసిన కొండా సురేఖ కూతురు సుస్మిత
- పరకాల అభ్యర్థిగా రేవూరి ప్రకటనతో కొండా దంపతుల నుంచి ఎదురైన బహిరంగ సవాళ్లు
- విద్యుత్ నష్టాలు, అవుట్‌సోర్సింగ్ నియామకాలపై ఒక్కరోజు మహాధర్నాతో ఉద్యోగుల సవాల్
- ఆర్టీసియన్ల సమస్యలు, వైటీపీఎస్ వివాదాలపై ప్రభుత్వం తీరుతో పెరుగుతున్న అసంతృప్తి

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:** రేవంత్ రెడ్డి సర్కారుకు వరుసగా ఎదురవుతున్న సమస్యలు చిలికి చిలికి గాలివానగా మారి పెను తుఫానుకు దారితీసేలా కనిపిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా జరుగుతున్న వరుస పరిణామాల మూలంగా ప్రభుత్వం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఎంతగా జాగ్రత్తపడుతున్నా, ఎప్పటికప్పుడు సమస్యలు కనపడనీయకుండా మూసివేస్తున్నా.. ఇటీవల ఒక్కసారిగా అటు సొంత పార్టీ నాయకులు, ఇటు మంత్రివర్గ సహచరులు చేస్తున్న బాహాట వ్యాఖ్యలు సీఎం రేవంత్ రెడ్డిని

మిగతా 2వ పేజీలో..

## ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి

ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలి

రెవెన్యూ మంత్రి పొంగులేటి వెల్లడి

3



## అడ్డగోలు నిర్ణయాలతో రోడ్డున పడ్డాం

- 22-ఎ నిషేధిత భూముల బాధితుల గోడు
- తెలంగాణ భవన్‌కు పోటెత్తిన బాధితులు
- అండగా ఉంటామని హరీష్‌రావు భరోసా
- న్యాయ సహాయం కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు




3




## పదో తరగతి విద్యార్థులే ప్రిన్సిపాల్ హంతకులు!

- నల్లగొండలో సంచలనం సృష్టించిన రూపారెడ్డి హత్య కేసు మిస్టరీ ఛేదించిన పోలీసులు
- వ్యసనాలకు బానిసై.. డబ్బుల కోసం దొంగతనానికి వచ్చి..
- ప్రిన్సిపాల్ ను హత్య చేసిన టెన్త్ స్టూడెంట్స్.. 'బాబూ' అనే ఒక్క మాటతో మారిన దర్యాప్తు కోణం
- ఐదు ప్రత్యేక పోలీసు బృందాలతో కేసును కొలిక్కి తెచ్చిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

2

## 7,437 పోలీసు ఉద్యోగాలకు దరఖాస్తులు ప్రారంభం

- సెప్టెంబర్ 9 వరకు కొనసాగనున్న ప్రక్రియ
- ఉదయం 8 గంటల నుంచి దరఖాస్తుల స్వీకరణ
- సివిల్ కానిస్టేబుల్ పోస్టులు 3,697
- పోలీసు, ఫైర్, జైళ్ల శాఖల్లో ఖాళీలు
- ఆధార్ ఫేస్ అథెంటికేషన్ తప్పనిసరి
- వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచన

2

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌పై

## హైకోర్టు ప్రశ్నలు

- ఉచిత పథకాలకు ప్రజాధనం ఎలా ఖర్చు చేస్తారని నిలదీత
- పథకాల చట్టబద్ధతపై ధర్మాసనం ప్రశ్నలు
- ప్రభుత్వ సంస్థలను లాభాల్లోకి తేవాలని సూచన
- భూసేకరణ బాధితులపై ఆందోళన

2








ఆయుష్ వైద్య విద్యార్థులకు

## స్టైఫండ్ పెంచాలి

- సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాలి
- ఆయుష్ విద్యార్థుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

2

సర్కారు స్పందించకుంటే

## మరోసారి సమ్మె తప్పదు

- పీఆర్సీ కమిటీ ఏర్పాటు, వైటీపీఎస్ ప్రైవేటీకరణ రద్దు చేయాలి
- ఆర్టిజన్లకు సర్వీస్ రూల్స్ అమలు చేయాలి
- ఆగస్టు 27 నుంచి రిలే నిరాహార దీక్షలు చేపడతాం
- మహాధర్నా కేంద్రంగా హెచ్చరించిన జేఏసీ నాయకులు
- విద్యుత్ సౌధ వద్ద వేలాది మంది ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లతో తెలంగాణ పవర్ జేఏసీ భారీ నిరసన ప్రదర్శన

3




## జెన్ జీపై మోదీ సర్కార్ ఫోకస్

- మంత్రుల సోషల్ మీడియా పనితీరుపై ప్రధాని సమీక్ష
- మంత్రుల డిజిటల్ రిపోర్ట్ కార్డులపై సమీక్ష
- ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ పనితీరుపై అంచనా
- ఎంగేజ్‌మెంట్ ఆధారంగా ర్యాంకింగ్స్



4



4

కశ్మీర్‌లోకి 10వేల మంది ఉగ్రవాదుల తరలింపు

## వచ్చే నెలలో హుజూర్‌నగర్ కాలనీ ప్రారంభం



- 2,160 ఇళ్ల మోడల్ కాలనీకి తుది మెరుగులు
- అర్హులకే ఇళ్లు.. ఒక్క అనర్హుడికీ అవకాశం ఇవ్వొద్దు
- అన్ని వసతులు కల్పించాకే గృహ ప్రవేశం
- అధికారులకు మంత్రి కెప్టెన్ ఉత్తమ్ ఆదేశాలు

2

# ఆయుష్ వైద్య విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలి

**హైదరాబాద్, ఆగస్టు 19, సిరి న్యూస్ :**

ప్రజారోగ్య పరిరక్షణలో అల్లోపతి వైద్యులతో సమానంగా అహర్నిశలు సేవలందిస్తున్న ఆయుష్ వైద్య విద్యార్థులకు స్టైఫండ్ విషయంలో తీవ్ర వివక్ష చూపడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంరద్ రావు విమర్శించారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరిగానే ఆయుష్ పీజీ వైద్యులు, హౌస్ సర్జన్లకు అల్లోపతితో సమానంగా స్టైఫండ్‌ను పెంచి పెండింగ్ ఎరియర్స్ సహా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎర్రగడ్డ డాక్టర్ బి.ఆర్.కె.ఆర్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల, హాస్పిటల్ ప్రాంగణంలో స్టైఫండ్ పెంపు కోరుతూ 16 రోజులుగా నిరసన తెలుపుతున్న ఆయుష్ (ఆయుర్వేద, యునాని, హోమియోపతి) పీజీ వైద్య విద్యార్థులు, హౌస్ సర్జన్ల రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని రామచందర్ రావు సందర్శించి బీజేపీ తరఫున సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుర్వేద, యునాని, హోమియోపతి వంటి భారతీయ వైద్య విధానాల్లో సేవలందిస్తున్న పీజీ విద్యార్థులు, హౌస్ సర్జన్లకు కొన్నేళ్లుగా ప్రభుత్వాలు స్టైఫండ్ పెంచకుండా అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఏపీలో 2006 నాటి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం భారతీయ వైద్య రంగం (ఆయుష్), అల్లోపతి వైద్య విద్యార్థులను సమానంగా చూడాలనే నిబంధన ఉందని గుర్తు చేశారు. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2016 నుంచి ఈ స్టైఫండ్లను నిలిపివేయడం శోచనీయమన్నారు. అల్లోపతి వైద్య విద్యార్థుల మాదిరిగానే ఆయుష్ పీజీ విద్యార్థులు, హౌస్ సర్జన్లు, ఇంటర్న్‌షిప్ చేస్తున్న వారికి సమానంగా స్టైఫండ్ చెల్లించాలని న్యాయస్థానాలు స్పష్టమైన తీర్పులు ఇచ్చాయని పేర్కొన్నారు. పక్కనే ఉన్న ఏపీ ప్రభుత్వం ఆయుష్ పీజీ విద్యార్థులకు నెలకు రూ.60 వేలు, హౌస్ సర్జన్లకు రూ.25 వేలు చొప్పున స్టైఫండ్ చెల్లిస్తుంటే తెలంగాణలో మాత్రం పీజీ విద్యార్థులకు కేవలం రూ.30 వేలు, హౌస్ సర్జన్లకు రూ.13 వేలు మాత్రమే ఇవ్వడం తీవ్ర వివక్షాపూరితమని ఆయన మండిపడ్డారు. పొరుగు రాష్ట్రం అమలు చేస్తున్న నిబంధనలను తెలంగాణలో ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆయుష్ వైద్యులకు సమాన స్టైఫండ్ అమలు చేయాలని అసెంబ్లీ వేదికగా డిమాండ్ చేసిన నేటి ఉపముఖ్యమంత్రి ఇప్పుడు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం పెండింగ్‌లో ఉన్న ఎరియర్స్ సహా ఏపీ తరహాలో పూర్తిస్థాయి స్టైఫండ్‌ను తక్షణమే చెల్లించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. విద్యార్థులు 16 రోజులుగా దీక్షలు చేస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ల్యాండ్ మాఫియా, భూ ఆక్రమణలపైనే దృష్టి సారిస్తూ ప్రజా సేవ చేసే వైద్య విద్యార్థుల సమస్యలను, విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆయుష్ విద్యార్థులకు అల్లోపతితో సమానంగా స్టైఫండ్ పెంచి, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన బీజేపీ పోరాటాన్ని ఉధృతం చేస్తుందని రామచందర్ రావు హెచ్చరించారు.

# కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌పై హైకోర్టు ప్రశ్నలు

**హైదరాబాద్, ఆగస్టు 19, సిరి న్యూస్:**

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టబద్ధత లేని పథకాల కోసం ప్రజాధనాన్ని ఎలా ఖర్చు చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ప్రభుత్వ రంగ సంస్థలను ముందుగా లాభాల బాట పట్టించి, వాటి ద్వారా వచ్చే ఆదాయంతో సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించవచ్చని ధర్మాసనం అభిప్రాయపడింది.

**పథకాలపై ధర్మాసనం ప్రశ్నలు**

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుకు సంబంధించిన చట్టపరమైన అంశాలను హైకోర్టు ప్రస్తావించింది. ప్రజాధనాన్ని ఖర్చు చేసే విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై ధర్మాసనం ప్రశ్నలు సంధించింది. పథకాల చట్టబద్ధత, వాటికి నిధుల కేటాయింపుపై విచారణలో చర్చ జరిగింది.

**ప్రభుత్వ సంస్థల ఆదాయంపై సూచన**

ప్రభుత్వ రంగ సంస్థలను ముందుగా లాభాల్లోకి తీసుకురావాలని ధర్మాసనం సూచించింది. ఆయా సంస్థల ద్వారా వచ్చే ఆదాయాన్ని సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించే అవకాశం ఉందని పేర్కొంది. ఉచిత పథకాల కోసం ప్రజాధనాన్ని వినియోగించే విధానంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరాన్ని కోర్టు సూచించింది.

**భూ బాధితుల సమస్యలపై ఆందోళన**

భూసేకరణకు గురైన బాధితులకు సరైన న్యాయం జరగకపోవడంతో వారు తరచూ కోర్టులను ఆశ్రయించాల్సి వస్తోందని హైకోర్టు పేర్కొంది. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించింది.

**రేపటిలోగా వివరాలు ఇవ్వాలి**

భూసేకరణ బాధితుల సమస్యలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను రేపటి విచారణలోగా కోర్టు ముందుంచాలని ధర్మాసనం ఆదేశించింది. సంబంధిత వివరాలతో సమగ్ర నివేదిక సమర్పించాలని స్పష్టం చేస్తూ తదుపరి విచారణను మరుసటి రోజుకు వాయిదా వేసింది.

**స్టే ఎత్తివేయాలని విజ్ఞప్తి**

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై ఉన్న స్టేను తక్షణమే ఎత్తివేయాలని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు హైకోర్టును కోరారు. పథకాల లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రేపటి విచారణలో హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న దానిపై ఆసక్తి నెలకొంది.

# 7,437 పోలీసు ఉద్యోగాలకు దరఖాస్తులు ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్టు 19, సిరి న్యూస్:**

తెలంగాణలో పోలీసు, అనుబంధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 7,437 ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ప్రక్రియ నేటి ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీసు నియామక బోర్డు (టీజీపీఆర్బీ) ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ నియామకాలకు అభ్యర్థులు సెప్టెంబర్ 9 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. పోలీసు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, ఫైర్ సర్వీసెస్, జైళ్ల శాఖల్లోని వివిధ పోస్టులను ఈ నియామకాల ద్వారా భర్తీ చేయనున్నారు.

**3,697 సివిల్ కానిస్టేబుల్ పోస్టులు**

నియామకాల్లో సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులతో పాటు అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఫింగర్ ప్రింట్ బ్యూరో), సివిల్, ఏఆర్ కానిస్టేబుల్ పోస్టులు ఉన్నాయి. ఫైర్ ఫైటర్లు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు, జైళ్ల శాఖలో వార్డర్లు, డిప్యూటీ జైలర్ పోస్టులను కూడా భర్తీ చేయనున్నారు. మొత్తం ఖాళీల్లో 3,697 సివిల్ కానిస్టేబుల్ పోస్టులు ఉండటం విశేషం.

**పెరిగిన వయోపరిమితి**

ప్రభుత్వం ఈసారి అభ్యర్థుల వయోపరిమితిని పెంచడంతో దరఖాస్తుదారుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ఎక్కువ మంది అభ్యర్థులు పోటీ పడనున్న నేపథ్యంలో నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

**ఆధార్ ఫేస్ అథెంటికేషన్**

దరఖాస్తు ప్రక్రియలో అక్రమాలకు తావులేకుండా ఆధార్ ఫేస్ అథెంటికేషన్‌ను తప్పనిసరి చేశారు. అభ్యర్థులు తమ ఫోన్లలో ముందుగానే ఆధార్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులు సూచించారు.

**రెండు దశల్లో దరఖాస్తు**

దరఖాస్తు ప్రక్రియను పార్ట్1, పార్ట్2గా నిర్వహిస్తున్నారు. మొబైల్ నంబర్‌తో నమోదు చేసుకున్న అనంతరం విద్యార్హత, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలతో పాటు పాస్‌పోర్టు సైజు ఫొటో, సంతకాన్ని నిర్దేశిత పరిమాణంలో అప్‌లోడ్ చేయాలి. వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులు సూచించారు.

**చివరి రోజు వరకు ఆగొద్దు**

అభ్యర్థులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధం చేసుకుని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. అర్హతకు అనుగుణంగా పోస్టులను ఎంపిక చేసుకుని నిర్ణీత గడువులో దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.

# సుడిగుండంలో రేవంత్ సర్కార్!

**మొదటిపేజీ తరువాయి**

తీవ్ర ఇరకాటంలో పడేస్తున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ పనితీరుపై సొంత పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రగిల్చిన వ్యతిరేక ప్రకటనల నుండి పరకాల సభలో వచ్చే ఎన్నికల అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డే అని సీఎం చేసిన ప్రకటన వరకు రోజుకో రగడ రాజుగుతూనే ఉంది.



**93 లక్షల ఎకరాల నిషేధంతో ప్రజాగ్రహం**

తెలంగాణలోని సుమారు 93 లక్షల ఎకరాలను ఒక్కసారిగా 22(ఎ) నిషేధిత జాబితాలో పెట్టడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కోలుకోలేని దెబ్బగా మారింది. దీనిపై లక్షలాది మంది బాధితులు రోడ్డెక్కి నిరసనలు తెలపడం, అన్నివర్గాల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం ఆత్మరక్షణలో పడింది. సాక్షాత్తు సంబంధిత మంత్రి ప్రెస్ మీట్ పెట్టి ప్రజలకు క్షమాపణలు చెప్పినప్పటికీ జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఇందుకు తోడు సహచర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందిస్తూ, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోనే 42 వేల ఎకరాల తాతల నాటి ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టారని నాలుగు నెలల క్రితమే ముఖ్యమంత్రికి చెప్పాను అని వ్యాఖ్యానించడం ప్రతిపక్షాలకు ఆయుధంగా మారింది. మాజీ మంత్రి హరీష్‌రావు ఈ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ తప్పు అధికారులదా లేదా సీఎం ఆదేశాలతో జరిగిందా చెప్పాలని, మంత్రి బాధ్యుడైతే బర్తరఫ్ చేయాలని నిలదీశారు. అధికారుల నిర్లక్ష్యమంటూ మంత్రులు దాటవేస్తుండటంతో పాలన చేసేవారికి తెలియకుండా అధికారులు నిర్ణయాలు తీసుకుంటారా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**డబ్బులకు అమ్మేశారు..**

**గురువు చిన్నారెడ్డి సంచలనం**

కాంగ్రెస్ సీనియర్ నేత, వనపర్తి మాజీ ఎమ్మెల్యే, ఒకప్పుడు రేవంత్ రెడ్డికి గురువుగా ఉన్న చిన్నారెడ్డి రెండ్రోజుల క్రితం చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ వర్గాల్లో పెను దుమారం రేపాయి. తనకు దక్కాల్సిన కాంగ్రెస్ టికెట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డబ్బులకు అమ్ముకున్నారంటూ ఆయన సంచలన ఆరోపణలు చేయడం కాంగ్రెస్ పెద్దలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ముఖ్యమంత్రి సొంత జిల్లాకు చెందిన సీనియర్ నేత, సొంత గురువే ఇలా బహిరంగంగా ధ్వజమెత్తడం కాంగ్రెస్ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. ఎమ్మెల్యే మేఘారెడ్డి వర్గం దీనిపై అధిష్ఠానానికి ఫిర్యాదు చేసినప్పటికీ, చిన్నారెడ్డి చేసిన తీవ్ర ఆరోపణలకే పార్టీ శ్రేణుల్లో మద్దతు లభించడం సీఎం రేవంత్ రెడ్డికి రాజకీయంగా తీరని ఇబ్బందిగా మారింది.

**కళ్ళు నెత్తికెక్కాయా అంటూ**

**కొండా సుస్మిత కౌంటర్**

ఇక పరకాలలో జరిగిన బహిరంగ సభలో రాబోయే ఎన్నికల్లో రేవూరి ప్రకాష్ రెడ్డే కాంగ్రెస్ అభ్యర్థి అని ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు మంత్రి కొండా సురేఖ కూతురు కొండా సుస్మిత అత్యంత ఘాటుగా సమాధానమిచ్చారు. 'సీఎం రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి కాగానే కళ్ళు నెత్తికెక్కాయా?' అని ఆమె చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించాయి. ధైర్యముంటే ఇప్పుడే రాజీనామా చేసి పోటీ చేయాలని, ఎవరు గెలుస్తారో చూద్దామని ప్రత్యక్ష సవాల్ విసిరారు. ఒక ముఖ్యమంత్రిని సహచర మంత్రి కూతురు ఈ స్థాయిలో నిలదీయడం స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డికి పెద్ద సంకటంగా మారింది. ప్రోటోకాల్ వేదికకు మంత్రి కొండా సురేఖ రాకపోవడం, సభలో సీఎం చేసిన వ్యాఖ్యలు చివరకు ఓపెన్ ఛాలెంజ్‌ల వరకు వెళ్లడం కాంగ్రెస్ పార్టీకి కొత్త తలనొప్పి తెచ్చిపెట్టింది.

**రోడ్డెక్కిన విద్యుత్ ఉద్యోగులు..**

**70 కోట్ల నష్టంపై ఆగ్రహం**

మరోవైపు తెలంగాణలోని విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ నిర్వహించిన మహాధర్నా సూపర్ హిట్ కావడం సర్కారుపై పెరుగుతున్న ఉద్యోగ వ్యతిరేకతకు నిదర్శనంగా నిలిచింది. వైటీపీఎస్‌లో ప్రైవేటు కంపెనీల తీరుపై నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు, సంస్థకు రూ. 70 కోట్ల నష్టం కలిగించేలా అనవసరంగా 1200 మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను నియమించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఆర్టీసియన్లను నమ్మించి గతంలో సమ్మె విరమింపజేసి, ఇప్పుడు వారి సమస్యలను పట్టించుకోకపోవడంపై ఉద్యోగ సంఘాలు సుదీర్ఘకాలంగా పోరాడుతున్నాయి. సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం కనీసం చర్చలు కూడా జరపకపోవడం తీవ్ర అసంతృప్తికి దారితీసింది.

**పెను తుఫానుగా మారుతున్న ప్రజా వ్యతిరేకత**

ఒకవైపు మంత్రివర్గ సహచరుల అసమ్మతి, మరోవైపు సొంత పార్టీ ఎమ్మెల్యేల ధిక్కార స్వరం, ఇంకో వైపు భూముల 22(ఎ) నిషేధంతో తీవ్ర అగ్రహంతో ఉన్న సామాన్య ప్రజలు, వీరికి తోడు నిరసనలు తెలుపుతున్న ఉద్యోగ సంఘాల పోరాటాలతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నలువైపులా సుడిగుండంలో చిక్కుకుంది. కేవలం అధికారుల పొరపాటని నెట్టేసే ప్రయత్నం చేస్తున్నప్పటికీ, లోపభూయిష్ట నిర్ణయాలు, ముందస్తు ప్రణాళిక లేని రాజకీయ ప్రకటనలు ప్రభుత్వాన్ని మరింత రక్షణాత్మక ధోరణిలోకి నెడుతున్నాయి. ఒకదానిని మించి మరొకటిగా చుట్టుముడుతున్న ఈ తీవ్ర సమస్యలు రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డి సర్కార్‌ను ఎటువైపు నడిపిస్తాయోనన్నది ఆసక్తికరంగా మారింది.




# టీజీఎస్పీడీసీఎల్‌లో భారీగా పెరిగిన విద్యుత్ డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 19 (సిరి న్యూస్):**

టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ డిమాండ్ మరియు వినియోగం గత సంవత్సరంతో పోలిస్తే గణనీయంగా పెరిగినట్లు తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వ్యవసాయ, పారిశ్రామిక, వాణిజ్య మరియు గృహ రంగాల్లో విద్యుత్ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో సంస్థ నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తూ వినియోగదారుల అవసరాలను సమర్థవంతంగా తీరుస్తోందని అధికారులు తెలిపారు. 2026 ఆగస్టు 18న టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 11,057 మెగావాట్లు నమోదు కాగా, 210.98 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను విజయవంతంగా సరఫరా చేశారు. గత సంవత్సరం 2025 ఆగస్టు 18న నమోదైన 6,627 మెగావాట్ల గరిష్ట డిమాండ్ మరియు 132.20 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరాతో పోలిస్తే, ఈ ఏడాది ఏకంగా 4,430 మెగావాట్ల అదనపు డిమాండ్‌ను విజయవంతంగా నిర్వహించడంతో పాటు 78.78 మిలియన్ యూనిట్ల అదనపు విద్యుత్‌ను వినియోగదారులకు అందించడం విశేషం. అలాగే, జీహెచ్ఎంసీ పరిధిలో కూడా విద్యుత్ డిమాండ్ మరియు వినియోగం భారీగా పెరిగింది. 2026 ఆగస్టు 18న ఈ ప్రాంతంలో 3,893 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదు కాగా, 80.81 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా జరిగింది. గత సంవత్సరం ఇదే రోజున నమోదైన 2,981 మెగావాట్ల గరిష్ట డిమాండ్ మరియు 60.18 మిలియన్ యూనిట్ల సరఫరాతో పోలిస్తే, ఈ సంవత్సరం 912 మెగావాట్ల అదనపు డిమాండ్‌ను నిర్వహించడంతో పాటు 20.63 మిలియన్ యూనిట్ల అదనపు విద్యుత్‌ను సరఫరా చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంస్థ మౌలిక వసతుల అభివృద్ధి, సబ్‌స్టేషన్ల సామర్థ్య పెంపు, నెట్‌వర్క్ బలోపేతం, స్మార్ట్ టెక్నాలజీల వినియోగం వంటి చర్యలను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ డిమాండ్ కొత్త రికార్డులను నమోదు చేస్తున్నప్పటికీ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి టీజీఎస్పీడీసీఎల్ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. రాబోయే రోజుల్లో కూడా పెరుగుతున్న విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా నిర్వహించి వినియోగదారులకు మరింత విశ్వసనీయమైన సేవలు అందించేందుకు సంస్థ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# వచ్చే నెలలో హుజూర్‌నగర్ కాలనీ ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్టు 19 :, సిరి న్యూస్**

హుజూర్‌నగర్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన 2,160 గృహాల హౌసింగ్ కాలనీని సెప్టెంబర్ మొదటి వారంలో ప్రారంభించేందుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేయాలని నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మిగిలిపోయిన పనులను సాధ్యమైనంత వరకు ఏడు నుంచి పది రోజుల్లో పూర్తి చేసి ప్రతీ ఇల్లు లబ్దిదారులు వెంటనే నివాసం ఉండగలిగే స్థితిలో సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఆర్డీవోలు, హౌసింగ్ శాఖ అధికారులు, ఇంజినీర్లు, ఇతర జిల్లా అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. హుజూర్‌నగర్ హౌసింగ్ కాలనీతోపాటు పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుజూర్‌నగర్ హౌసింగ్ కాలనీ రాష్ట్రానికే ఆదర్శ గృహ నిర్మాణ ప్రాజెక్టుగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రారంభోత్సవానికి ముందు మొత్తం 2,160 ఇళ్లను ఇంటింటికీ సాంకేతికంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి తలుపులు, కిటికీలు సక్రమంగా ఉండటంతోపాటు విద్యుత్ సౌకర్యం, బాత్‌రూమ్‌లకు నీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ సహా కనీస మౌలిక సదుపాయాలన్నీ తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో పైరవీలకు, పక్షపాతానికి తావుండకూడదు. ఒక్క అనర్హుడికీ ఇల్లు దక్కకూడదు. అదే సమయంలో హుజూర్‌నగర్‌లో నిజంగా ఇల్లు లేని ఒక్క అర్హ కుటుంబం కూడా నష్టపోకూడదు అని మంత్రి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల నుంచి వచ్చే సిఫారసులను పరిశీలించవచ్చని, అయితే తుది ఎంపిక మాత్రం ప్రభుత్వ నిబంధనలు, అర్హత ప్రమాణాల ఆధారంగానే జరగాలని అధికారులకు సూచించారు. ఏళ్లతరబడి చేసిన కృషి, పెద్ద మొత్తంలో ప్రజాధనం వెచ్చించి నిర్మించిన కాలనీలో ప్రారంభోత్సవం అనంతరం చిన్నపాటి లోపాలు బయటపడినా ప్రాజెక్టు ప్రతిష్ఠ దెబ్బతింటుందని హెచ్చరించారు. అందువల్ల ప్రారంభోత్సవానికి ముందే ప్రతి ఇంటినీ క్షుణ్ణంగా పరిశీలించి లోపాలను సరిచేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి యూకే, అమెరికా పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన అనంతరం సెప్టెంబర్ తొలి వారంలో కాలనీ ప్రారంభోత్సవం నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంతకుముందు ఆగస్టు 24 ప్రాంతంలో హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో కలిసి కాలనీని తుది పరిశీలన చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అప్రోచ్ రోడ్డు, పచ్చదనం, ప్రజావసరాలు, ఇతర సామూహిక సదుపాయాలను సమాంతరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కాలనీలో ఇప్పటికే దాదాపు పది వేల అదనపు మొక్కలు నాటినట్లు, విస్తృతంగా పచ్చదనం పెంపొందిస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. కాలనీలో ప్రతిపాదించిన పాఠశాల, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్, సామూహిక మరుగుదొడ్లు, రీడింగ్ రూమ్ తదితర సదుపాయాల పనులను ఆలస్యం చేయకుండా ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. సమీప వ్యవసాయ భూముల నుంచి వచ్చే నీటితో భవిష్యత్తులో కాలనీలో నీరు నిలవడం లేదా సీపేజ్ సమస్యలు తలెత్తకుండా అప్రోచ్ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.

# పదో తరగతి విద్యార్థులే ప్రిన్సిపాల్ హంతకులు!

**నల్లగొండ, ఆగస్టు 19 (సిరి న్యూస్):**

నల్లగొండ జిల్లా మల్లెపల్లిలో నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్ కల్లు రూపారెడ్డి హత్య ఉదంతం రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. ఈ కేసుకు సంబంధించి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ బుధవారం నల్లగొండలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో వివరాలు వెల్లడించారు. తాగుడు, ఇతర వ్యసనాలకు అలవాటు పడిన అదే పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులే జల్సాల కోసం ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. ఇద్దరు నిందితులు మైనర్లు కావడంతో వారి పేర్లు, ఫోటోలను విడుదల చేయలేదు.




**హత్య జరిగిన తీరు ఇలా..**

ఈ నెల 11వ తేదీ సాయంత్రం ప్రిన్సిపాల్ కల్లు రూపారెడ్డి స్కూల్ నుంచి స్కూటీపై ఇంటికి వచ్చారు. ముందు డోరు తీసి లోనికి వెళ్లిన ఆమె, ఇంటి వెనుక డోర్ కూడా తెరిచి ఉంచారు. ఫ్రెషప్ అయి బంధువులతో ఫోన్లో మాట్లాడుతుండగా.. తెరిచి ఉన్న వెనుక డోర్ ద్వారా ఇంట్లోకి వస్తున్న వారిని ఆమె గమనించారు. చేతులకు గ్లౌజులు, మొఖానికి మాస్క్ ధరించి ఉన్న వారిని చూసి 'బాబూ' అంటూ ఆమె పిలిచారు. అప్పటికే దొంగతనానికి వచ్చి, అవసరమైతే హత్య చేయాలనే పక్కా ప్లాన్‌తో ఉన్న ఆ విద్యార్థులు.. ఆమెపై కత్తితో విచక్షణా రహితంగా 27 పోట్లు పొడిచారు. ప్రిన్సిపాల్ మృతి చెందినట్లు నిర్ధారించుకున్నాక, బెడ్‌రూమ్‌లోని హ్యాండ్ బ్యాగ్ నుంచి రూ. 2,50,000 నగదు, ఆమె మొబైల్ ఫోన్ తీసుకుని వెనుక గోడ దూకి పరారయ్యారు. బయటికి వచ్చాక చేతి గ్లౌజులు, మాస్క్, ఫోన్‌ను అక్కడే చెట్ల వద్ద పడేసి, తాము వేసుకున్న రెడ్ షర్ట్‌లను మార్చుకుని స్కూల్ డ్రెస్సులు వేసుకుని గ్రామానికి వెళ్లిపోయారు. 12వ తేదీ ఉదయం రూపారెడ్డి భర్త రాజేందర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.

**'బాబూ' అనే మాటతోనే మారిన దర్యాప్తు**

కేసు దర్యాప్తులో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఐదు ప్రత్యేక పోలీస్ బృందాలను రంగంలోకి దించారు. హత్యకు ముందు రూపారెడ్డి బంధువుతో ఫోన్లో మాట్లాడుతున్నప్పుడు 'బాబూ' అని అనడం, వెంటనే ఫోన్ స్విచ్ ఆఫ్ కావడాన్ని పోలీసులు కీలక క్లూగా తీసుకున్నారు. ఆ పదం గురు శిష్యుల బంధాన్ని, విద్యార్థుల ప్రమేయాన్ని సూచిస్తుందని భావించిన పోలీసులు.. నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులపై నిఘా పెట్టారు. కొంతమంది విద్యార్థుల ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండటంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు నిజాలు బయటపడ్డాయి. సీసీ కెమెరాలకు దొరకకుండా మాస్కులు, గ్లౌజులతో పక్కాగా రెక్కీ నిర్వహించి మరీ ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తేలింది. మైనర్ నిందితులను చట్టప్రకారం సంబంధిత జడ్జి ముందు హాజరుపరుస్తామని ఎస్పీ తెలిపారు. కేవలం పాఠశాలలకే బాధ్యత వదిలేయకుండా, పిల్లల తీరుతెన్నుల పట్ల తల్లిదండ్రులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ హితవు పలికారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన డీఎస్పీ శ్రీనివాసులు, పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు.

# అసమ్మతి స్వరాలపై కాంగ్రెస్ ఆగ్రహం

**హైదరాబాద్, ఆగస్టు 19, సిరి న్యూస్:**

తెలంగాణ కాంగ్రెస్‌లో అసమ్మతి స్వరాలపై పార్టీ అధిష్ఠానం కఠిన వైఖరి అవలంబించింది. సొంత ప్రభుత్వం, పార్టీ నాయకత్వంపై బహిరంగంగా విమర్శలు చేసిన వ్యవహారంలో మంత్రి కొండా సురేఖ, మాజీ మంత్రి జి. చిన్నారెడ్డికి కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ నోటీసులు జారీ చేసింది. ఇద్దరు నేతలు మూడు రోజుల్లోగా తమపై వచ్చిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

**సురేఖకు అధిష్ఠానం నోటీసు**

వరంగల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలను పార్టీ నాయకత్వం తీవ్రంగా పరిగణించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని ఉద్దేశించి ఆమె చేసిన వ్యాఖ్యలు పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా ఉన్నాయని అధిష్ఠానం భావించింది. ఈ వ్యవహారంపై మంత్రి కొండా సురేఖను వివరణ కోరింది.

**పరకాల అభ్యర్థిత్వంపై వ్యాఖ్యలు**

రాబోయే ఎన్నికల్లో పరకాల అభ్యర్థిని ప్రకటించే అధికారం సీఎంకి ఎలా ఉంటుందని సుష్మిత ప్రశ్నించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అధిష్ఠానంతో సంబంధం లేకుండా తానే పరకాల నుంచి పోటీ చేస్తానని ఆమె చేసిన వ్యాఖ్యలు కూడా చర్చకు దారితీశాయి. సొంత నాయకత్వంపై ఇలాంటి బహిరంగ వ్యాఖ్యలు చేయడం క్రమశిక్షణా రాహిత్యంగా పార్టీ భావించింది.

**చిన్నారెడ్డికి షోకాజ్**

వనపర్తి జిల్లా కాంగ్రెస్‌లో నెలకొన్న వివాదంపై మాజీ మంత్రి జి. చిన్నారెడ్డికి కూడా క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇచ్చింది. స్థానిక ఎమ్మెల్యేను లక్ష్యంగా చేసుకుని ఆయన చేసిన తీవ్ర ఆరోపణలను పార్టీ నాయకత్వం పరిగణనలోకి తీసుకుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బులు తీసుకుని సీట్లు కేటాయించడం వల్లే తనకు టికెట్ దక్కలేదని చిన్నారెడ్డి ఆరోపించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

**మూడు రోజుల్లో వివరణ**

తన వ్యాఖ్యలపై మూడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని క్రమశిక్షణ కమిటీ చిన్నారెడ్డిని ఆదేశించింది. పార్టీకి చెందిన సీనియర్ నేతలు బహిరంగా పరస్పర ఆరోపణలు చేసుకోవడం వల్ల పార్టీ ప్రతిష్ఠ దెబ్బతినే అవకాశం ఉందని నాయకత్వం భావిస్తోంది.

**లైన్ దాటితే చర్యలు**

ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పెద్దలు, పార్టీ నాయకత్వంపై పరిమితులు దాటి బహిరంగ విమర్శలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ స్పష్టం చేసింది. ఒకవేళ సీనియర్ నేతలకు నోటీసులు జారీ కావడం తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చకు దారితీసింది. నోటీసులకు నేతలు ఇచ్చే సమాధానాలను పరిశీలించిన తర్వాత అధిష్ఠానం తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# టిక్కెట్ ఇవ్వకుంటే ఒంటరి పోరు

- సీఎం రేవంతా.. పొంగులేటా?
- కాక రేపిన కొండా సురేఖ తనయ
- ఆమె వ్యాఖ్యలపై మండిపడ్డ ఎంపీ మల్లు రవి



**వరంగల్,ఆగస్టు 19, సిరి న్యూస్:**

కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోతే పరకాల నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుష్మితా పటేల్ సంచలన ప్రకటన చేశారు. పరకాల నియోజకవర్గంలో సురేఖ అనుచిన వేడుకల సందర్భంగా ఆమె చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. పరకాల నియోజకవర్గ రాజకీయాలపై సుష్మితా పటేల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అయిన తర్వాత రేవంత్ రెడ్డి వ్యవహార శైలిలో మార్పు వచ్చిందన్నారు. 'పొంగులేటి ముఖ్యమంత్రా.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా? అసలు ఎవరు సీఎం అనేది అర్థం కావడం లేదు' అని కూడా వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు తన తండ్రి మురళి కూడా సహకరించారని సుష్మితా పటేల్ గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో మురళి సహకారం ఉందన్నారు. అందుకు ప్రతిఫలంగా కొండా మురళికి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇచ్చారని, ఆ హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. మురళికి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ఇక్కడి మైసమ్మపై ప్రమాణం చేయగలరా అని సుష్మిత సవాల్ చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో అచ్చ కాంగ్రెస్, పచ్చ కాంగ్రెస్ మధ్య పోటీ జరుగుతోందని వ్యాఖ్యానించారు. రేవూరి ప్రకాశ్ రెడ్డికి పరకాల టికెట్ ఎలా ప్రకటిస్తారని సుష్మిత ప్రశ్నించారు. దమ్ముంటే రాజీనామా చేయించి ఇప్పుడే ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు. తమ ఇలాఖాకు వచ్చి తమతో ఎందుకు పెట్టుకుంటున్నారని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తనకు టికెట్ ఇవ్వకపోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి సోదరుడికి సంబంధించిన అవినీతిపై ఇప్పటివరకు రూ.200 కోట్ల వ్యవహారాన్ని మాత్రమే బయటపెట్టానని సుష్మిత ఆరోపించారు. తనపై కౌంటర్ ఇస్తే మరిన్ని విషయాలను బయటపెడతానని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి, ఆయన సోదరులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల సమయానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారో, ఉండరో కూడా సందేహమేనని సుష్మిత పటేల్ వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్ఠను దెబ్బతీసేలా సుష్మిత వ్యాఖ్యలు ఉన్నాయని కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి తీవ్రంగా ఖండించారు. పూర్తి వివరాలు తెప్పించుకున్న తర్వాత ఆమెపై పార్టీ పరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## సర్కారు స్పందించకుంటే
# మరోసారి సమ్మె తప్పదు

**హైదరాబాద్, ఆగస్టు 19 (సిరి న్యూస్):**



తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ ఉద్యోగులు, ఆర్టిజన్లు మరియు పెన్షనర్ల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే భవిష్యత్తులో మరోసారి సమ్మెకు దిగాల్సి వస్తుందని తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ తీవ్రస్థాయిలో హెచ్చరించింది. తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం వేలాది మంది ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లు కలిసి బుధవారం హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధలో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ సాయిబాబా మాట్లాడుతూ.. తాము అడుగుతున్నవి తమకు రావాల్సిన హక్కులని, వాటిని కాలరాయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. యాజమాన్యాలకు ఎన్నో విజ్ఞప్తులు చేసినా స్పందించకపోవడం వల్లే ఈ మహాధర్నా చేపట్టాల్సి వచ్చిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, యాజమాన్యాలు స్పందించకుంటే సమ్మె చేయడానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు. కన్వీనర్ రత్నాకర రావు మాట్లాడుతూ.. ఏప్రిల్‌లో ఇవ్వాల్సిన పే రివిజన్‌కు ఇప్పటివరకు కమిటీ కూడా వేయకపోవడం అన్యాయమన్నారు. సిబ్బందిని నియమించకుండా విపరీతమైన పనిభారం మోపి కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని, ఖాళీగా ఉన్న అన్ని స్థానాలకు తక్షణమే నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జనరల్ సెక్రెటరీ ఇనుగాల శ్రీధర్ మాట్లాడుతూ.. ఆర్టిజన్లను ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకునేది లేదని, ప్రభుత్వ రంగ సంస్థలకు కోట్ల కొద్దీ నష్టం తెచ్చే ఈ విధానాన్ని యాజమాన్యం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మహారాష్ట్ర మోడల్ తరహాలో రైతు అనుకూలమైన రైతు డిస్కం విధానాన్ని పరిశీలించి అమలు చేయాలని డిమాండ్ చేసిన జేఏసీ నేతలు.. ప్రభుత్వం స్పందించకపోతే ఆగస్టు 27, 2026 నుంచి అన్ని జెన్కో జనరేటింగ్ స్టేషన్లు మరియు ట్రాన్స్‌కో, డిస్కం సర్కిల్ కార్యాలయాల వద్ద రిలే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ మహాధర్నాలో మహేష్, వజీర్, సదానందం, తాజుద్దీన్ బాబా, కరుణాకర్ రెడ్డి, కంది భూపాల్ రెడ్డి, జేఎల్ జనప్రియతో పాటు వేలాది మంది ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

**ప్రధాన డిమాండ్లు..**

*ఉద్యోగులు, ఆర్టిజన్లు మరియు పెన్షనర్ల కోసం 2026 వేతన సవరణ ప్రక్రియను వెంటనే ప్రారంభించి, సంఘాల ప్రతినిధులతో కూడిన కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలి.

*యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో కోల్, యాష్ విభాగాల నిర్వహణను ఔట్‌సోర్సింగ్ లేదా ప్రైవేటీకరణ చేసే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి.

*ఫీల్డ్ స్థాయిలో సేవలందిస్తున్న ఆర్టిజన్లకు ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేసి, వారి కేడర్, సీనియారిటీ, ప్రమోషన్ సమస్యలను పరిష్కరించాలి.

*1999 నుంచి 2004 మధ్య నియమితులైన ఉద్యోగులకు జీపీఎఫ్ మరియు పెన్షన్ సదుపాయాన్ని కల్పించాలి.

*ట్రాన్స్‌కో, డిస్కంలు మరియు ఇతర విద్యుత్ సంస్థల్లో టెక్నికల్, ఆపరేషన్స్ విభాగాల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలి.

## వ్యవసాయంలో స్థిరమైన ప్రగతికి పంటల వైవిధ్యీకరణ అవసరం

మొదటిపేజీ తరువాయి

మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలంలోని షేర్‌పల్లి గ్రామంలో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వాతావరణ మార్పులు, మార్కెట్ అవసరాలు, నీటి లభ్యత వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని రైతులు సంప్రదాయ పంటలతో పాటు కూరగాయలు, ఉద్యాన పంటలు, అధిక విలువ కలిగిన పంటల సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జితేష్ వి. పాటిల్ సూచించారు. పంటల వైవిధ్యీకరణ ద్వారా రైతులు అధిక ఆదాయం పొందడమే కాకుండా వ్యవసాయంలో స్థిరత్వాన్ని సాధించవచ్చని తెలిపారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, శాస్త్రీయ సాంకేతికతలు, ప్రభుత్వ శాఖలు అందించే మార్గదర్శకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయంతో పాటు ఉద్యానవనం, పట్టు పరిశ్రమ వంటి అనుబంధ రంగాలను కూడా అదనపు ఆదాయ వనరులుగా అభివృద్ధి చేసుకోవాలని ఆయన హితవు పలికారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకుని తమ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవాలని కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ.. పంటల వైవిధ్యీకరణ, ఉద్యాన పంటల సాగు, నూతన సాంకేతికతల వినియోగం ద్వారా రైతులు ఆర్థికంగా మరింత బలోపేతం కావచ్చని తెలిపారు. జిల్లాలో ఉద్యానవన రంగ అభివృద్ధికి అవసరమైన అన్ని విధాలా సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా ఉద్యానవన శాఖ మరియు పట్టు పరిశ్రమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో పంటల వైవిధ్యీకరణ, కూరగాయల సాగు, అధిక దిగుబడుల సాధనపై అవగాహన పెంపొందించి స్థిరమైన వ్యవసాయాభివృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి

**ఖమ్మం, ఆ గస్టు 19 , సిరి న్యూస్:**

గ్రామీణ ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కోట్లాది నిధులను కేటాయిస్తూ పల్లెల ప్రగతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. లేరు నియోజకవర్గంలో పర్యటనలో భాగంగా కూసుమంచి మండలం క్యాంప్ కార్యాలయంలో అర్హులైన 12 మంది దివ్యాంగులకు వంద శాతం సబ్సిడీపై మూడు చక్రాల మోటార్ వాహనాలను బుధవారం పంపిణీ చేశారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెంలో రూ. 20లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. రూ.61.76 కోట్లతో ప్లలెగూడెంలో సీసీ, బీటీ రోడ్లతోపాటు వివిధ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పల్లెగూడెంలో ప్రభుత్వ మరియు అసైన్డ్ భూములను ఆక్రమించిన వారి నుంచి వెంటనే స్వాధీనం చేసుకుని, గ్రామంలోని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలి. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, వెంటనే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. అదేవిధంగా గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు రూ.12 లక్షల నూతన అంగన్‌వాడీ భవనాన్ని కూడా తక్షణమే మంజూరు చేశారు. ఈ సందర్భంగా సభలో పింఛన్లు కావాలని అడిగిన మహిళలకు నెల 31లోగా అర్హులైన వయోవృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

**కేంద్ర ప్రభుత్వానివి కుట్రపూరిత రాజకీయాలు**

**– ఎస్ఐఆర్ పేరుతో భారీగా ఓట్ల తొలగింపు**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నదని మంత్రి పొంగులేటి ఆరోపించారు. ఎస్ఐఆర్ అనే పక్రియను అడ్డం పెట్టుకుని రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీతో కలిసి భాజపా కుట్రలు చేస్తోందన్నారు. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు ఎస్ఐఆర్ అనే భూతాన్ని చూపి భారీగా ఓట్ల తొలగింపుకు తెరలేపిందన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పీఏసీ సమావేశంలో ఏఐసిసి కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల కో ఇన్చార్జి సచిన్ సావంత్, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ,పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివసా రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచే దళిత, గిరిజన, మైనారిటీ వర్గాల ఓట్లే లక్ష్యంగా సుమారు 67 నుంచి 68 లక్షల ఓట్లను తొలగించేందుకు శ్రీకారం చుట్టడమే కాకుండా, మరో 70 లక్షల ఓట్లను గాలిలో పెట్టి ఓటర్లను గందరగోళానికి గురిచేస్తున్నారు. కుట్రలను తిప్పికొట్టేందుకు రాబోయే 45 రోజుల్లో బూత్ స్థాయి కార్యకర్తలకు ప్రత్యేక

# అడ్డగోలు నిర్ణయాలతో రోడ్డున పడ్డాం

**హైదరాబాద్, ఆగస్టు 19, సిరి న్యూస్ :**

కాంగ్రెస్ ప్రభుత్వం 22ఎ నిషేధిత భూములు, యూఎల్‌సీల పేరుతో ప్రైవేట్ ఆస్తులపై అడ్డగోలుగా విధించిన నిషేధాల వల్ల తీవ్రంగా నష్టపోయిన బాధితులు తెలంగాణ భవన్‌కు పోటెత్తారు. బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఇతర సీనియర్ నాయకులు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి బాధితుల సమస్యలను ఓపికగా విని వారికి తమ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. రిజిస్ట్రేషన్ స్లాట్ బుక్ చేసుకుని స్టాంప్ డ్యూటీ చార్జీలు చెల్లించిన తర్వాత తీరా రిజిస్ట్రేషన్ రోజున మీ ఆస్తి 22ఎ జాబితాలో ఉందని అధికారులు చెప్పారని మోహన్ రెడ్డి (బాధితుడు) తెలిపారు. ఇలా చేస్తే తాము ఎక్కడికి వెళ్లాలి.. ప్రభుత్వమే మమ్మల్ని అనాథలను చేస్తే మా ఆవేదన ఎవరు వింటారు అని వాపోయాడు. తాను 2017లో బ్యాంకు లోన్ తీసుకుని కాలనీ మధ్యలో ఇల్లు కొనుక్కున్నాను. ఇటీవల ఉద్యోగం పోవడంతో ఇల్లు అమ్ముకుని వ్యాపారం చేసుకుందామని జూలై 1న రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు వెళ్తే తమ ఆస్తి 22ఎలో ఉందని చెప్పారు. ఎమ్మార్వో ఆఫీసులో దరఖాస్తు పెట్టుకుని రెండు నెలలైనా దిక్కులేదు. ఇల్లు కొనే వ్యక్తి దగ్గర నుంచి డబ్బులు తీసుకుని అగ్రిమెంట్ చేశాను.. ఆయన లోన్ ఈఎంఐ కూడా కడుతున్నాడు.. కానీ రిజిస్ట్రేషన్ కావడం లేదు. కాలనీ మధ్యలో ఉన్న ఇల్లు ఉన్నట్టుండి 22ఎలోకి ఎలా పోతుంది.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం సమాధానం చెబుతారు అని రాజేష్ (బాధితుడు) ప్రశ్నించాడు. 1995లోనే లేఅవుట్ అనుమతులు పొంది వందలాది ఇళ్లు నిర్మించుకున్నాం. కానీ సర్వే నం.330ని ఒక్కసారిగా 22ఎలో పెట్టారు. జూలైలోనే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చినా దాన్ని చెత్తబుట్టలో వేశారు. ప్లాట్లు కొనుక్కున్న మధ్యతరగతి ప్రజలు ఇవాళ ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల కోసం, 5050 సెటిల్మెంట్ల కోసం లేదా 30% కమీషన్ డిమాండ్ల కోసమే ఈ లేఅవుట్లను అడ్డం పెట్టుకుని ప్రజలను ఆగం చేస్తోంది అని దేవేందర్ రావు (హెచ్ఎంటీ హౌసింగ్ కాలనీ సొసైటీ సెక్రటరీ) ఆరోపించారు. మా కాలనీలో 1500 ఇళ్లు ఉన్నాయి. గతంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్లు జరిగిన భూములను ఇప్పుడు యూఎల్‌సీ పేరుతో ఆపేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి విన్నవించినా ఎలాంటి పరిష్కారం చూపలేదు అని బి.ఎన్.నగర్, ఉప్పల్ బాధితులు వాపోయారు. పదేళ్ల క్రితం క్లియర్ డాక్యుమెంట్లతో బ్యాంకు లోన్ ద్వారా ప్రాపర్టీ కొన్నాను. అవసరం ఉండి అమ్ముకుందామని స్టాంప్ డ్యూటీ కట్టిన తర్వాత ప్రొహిబిషన్ లిస్టులో ఉందన్నారు. రెండు సర్వే నంబర్ల సాకుతో కాలనీ మొత్తం 22ఎలో పెడితే సామాన్య కుటుంబాల పరిస్థితి ఏంటి? 22ఎ అని ముద్ర వేస్తే మా భూమిని ఎవరు కొంటారు శ్రీనివాస్ (అమీన్‌పూర్ బాధితుడు) ప్రశ్నించాడు.

బాధితుల ఆవేదనను విన్న మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తుగ్లక్ నిర్ణయాల వల్ల, కమీషన్ల దాహం వల్ల లక్షలాదిమంది సామాన్యుల జీవితాలు రోడ్డునపడ్డాయని మండిపడ్డారు. బాధితుల తరఫున బీఆరఎస్ పార్టీ అసెంబ్లీ లోపల, బయట పోరాడుతుందని, 22ఎ పేరుతో జరుగుతున్న దందాను అరికట్టి బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడతామని స్పష్టం చేశారు. 22ఎ బాధితుల రక్షణకు తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ లీగల్ సెల్ ఏర్పాటు చేస్తామని, పదిమంది న్యాయవాదులతో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అడ్వకేట్ కల్యాణ్ (ఫోన్: 812535604)ని సంప్రదిస్తే తమ లీగల్ సెల్ ఉచితంగా న్యాయ సేవలు అందిస్తుందని తెలిపారన్నారు. 30% కమీషన్లు, 5050 సెటిల్మెంట్ల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ భూములను 22ఎలో పెట్టిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి, పొంగులేటిలకు రియల్ ఎస్టేట్ వ్యాపారం తెలిస్తే బీఆరఎస్ నాయకులకు ప్రజల తరఫున పోరాటాలు తెలుసన్నారు. యాదాద్రిలో 40 వేల ఎకరాలు 22ఎలో పెట్టారని మంత్రి కోమటిరెడ్డి చెప్పినా సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. లక్షలాదిమంది జీవితాలను రోడ్డున పడేసిన మంత్రి పొంగులేటిని తక్షణమే కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. 22ఎ భూముల వల్ల తీవ్రంగా నష్టపోయిన బాధితులతో హరీశ్ రావు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. లీగల్ సెల్ సపోర్ట్‌తో పాటు ఎమ్మెల్యేలుగా తాము కూడా అధికారులతో, కలెక్టర్లతో మాట్లాడి సమస్యలు పరిష్కారమయ్యే వరకు మీ వెంటే ఉంటాం.. ఎవ్వరూ భయపడి 20%, 30% కమీషన్లు ఇవ్వవద్దు.. తక్కువ ధరలకు ఆస్తులు అమ్ముకోవద్దు.. ఎంతటి పోరాటానికైనా సిద్ధపడి ప్రభుత్వం మెడలు వంచి మీ ఆస్తులను రక్షించే బాధ్యత బీఆరఎస్ తీసుకుంటుంది.. 'హూడా', హెచ్ఎండీఏ అప్రూవ్డ్ లేఅవుట్లలో 30 ఏళ్ల క్రితం కొనుక్కున్న ఇళ్లను కూడా ఇప్పుడు 22ఎలో పెట్టారంటే దీని వెనుక ఎంత పెద్ద కమీషన్ల దందా నడుస్తోందో అర్థమవుతోందన్నారు. బుద్వేల్ గ్రామం సర్వే నం.282, 283, 284లలోని 30 ఎకరాల భూమి కోసం సర్వే సెటిల్మెంట్ డైరెక్టర్‌పై ఒత్తిడి తెచ్చి రాత్రికి రాత్రే 22ఎ నుంచి క్లియర్ చేసి కోట్లాది రూపాయల దందా చేశారన్నారు. శేరిలింగంపల్లి సర్వే నం.20/1, 21లో ఎస్ఏఎస్ ఇన్‌ఫ్రా ప్రాపర్టీకి 30% కమీషన్ తీసుకుని 22డిఎ నుంచి క్లియర్ చేసి రిజిస్ట్రేషన్లు చేయించారని, బిల్డర్ పని అయిపోయాక మళ్లీ పది రోజుల క్రితం దాన్ని 22ఎ లోకి మార్చారని ఆ నాయకులు ఆరోపించారు. సంగారెడ్డి సమీపంలో శిల్పా మోహన్ రెడ్డి భూమిని 22ఎ నుంచి తీసి రిజిస్ట్రేషన్లు చేశాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలిసి మళ్లీ 22ఎలో పెట్టించారన్నారు. వీరి ఇష్టారాజ్యంతో సామాన్యుల జీవితాలు ఏమవ్వాలి అని ప్రశ్నించారు. అమీన్‌పూర్ కేఎసఆర్ కాలనీలో సుప్రీంకోర్టు తీర్పు ఉన్నప్పటికీ 500 ఇళ్లను 22ఎలో పెట్టి కాలనీ వాసులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు మిమ్మల్ని వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. పొంగులేటి పది రోజుల క్రితమేమో ఎకరం కూడా 22ఎలో పెట్టలేదు అన్నారు.. నిన్నేమో అధికారులు పొరపాటు చేశారు సారీ అంటున్నారు.. చిన్నచిన్న విషయాలకే సీఐడీ, విజిలెన్స్ విచారణలు వేసే రేవంత్ రెడ్డి లక్షలాదిమంది జీవితాలతో ఆడుకున్న ఈ 22ఎ కుంభకోణంపై సీఐడీ ఎంక్వైరీ ఎందుకు వేయడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డికి ఈ దందాతో సంబంధం లేకపోతే తక్షణమే మంత్రి పొంగులేటి ని కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. తాండూరులో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి ఎకరాల్లో కొని గజాల చొప్పున బకరాలకు అమ్ముతున్నారని అని రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరే ప్రభుత్వ అసలు రంగును బయటపెట్టిందన్నారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ప్రజలకు నిద్ర లేని రాత్రులు మిగిల్చిన ఈ ప్రభుత్వం ఒక తుగ్లక్ ప్రభుత్వంలా మారిపోయిందన్నారు. ప్రభుత్వం చేసిన తప్పును ప్రభుత్వమే సుమోటోగా స్వీకరించి ఆన్‌లైన్ నుంచి 22ఎ ఆంక్షలను వెంటనే తొలగించాలని అన్నారు. అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికే భూభారతి వెబ్‌సైట్‌ను డౌన్ చేసి, హైదరాబాద్ జిల్లా వివరాలు కనిపించకుండా మాయం చేశారన్నారు. 2008లోనే డాక్టర్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సీలింగ్ రద్దయి హెచఎండీఏ, జీహెచఎంసీ పర్మిషన్లతో కట్టుకున్న ఇళ్లను కూడా ఇప్పుడు సీలింగ్ భూములని చెప్పడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే బాధితులతో కలిసి పెద్ద ఎత్తున సీఎం ఇల్లు ముట్టడికి సిద్ధమవుతాం అని హెచ్చరించారు.

# థియేటర్ స్క్రీన్స్ ఆధారంగా టికెట్ ధరలు

- సినిమా టిక్కెట్లపై ప్రభుత్వం కీలక ఆదేశాలు
- ఐదు షోలకు అనుమతి.. ఆదాయంలో కార్మికులకు వాటా

**హైదరాబాద్, ఆగస్ట్19, సిరి న్యూస్ :**

తెలంగాణలో సినిమా టికెట్ రేట్లపై ప్రభుత్వం కీలక జీవో జారీ చేసింది. కొత్తగా స్పెషల్ థియేటర్స్ కేటగిరీని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 7.1 సౌండ్, 2కె/4కె స్క్రీన్లకు స్పెషల్ కేటగిరీ వర్తించనుంది. ప్రతి థియేటర్‌లో 25 శాతం నాన్‌ప్రీమియం సీట్లు ఉండాలని ప్రభుత్వం ఆదేశించింది. ఉదయం 8 నుంచి రాత్రి ఒంటిగంట వరకు 5 షోలకు అనుమతి ఇచ్చింది. చిన్న సినిమాలకు ప్రతి రోజు ఒక షో తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేసింది. రూ.100 కోట్లు పైబడిన సినిమాలకు ప్రభుత్వం సూపర్ హై బడ్జెట్ హోదా కల్పించింది. తొలి 10 రోజులు టికెట్ ధరలు పెంచుకునే అవకాశం కల్పించింది. టికెట్ ధరల పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో కొంత శాతాన్ని కార్మికుల సంక్షేమ నిధికి విరాళంగా ఇవ్వాలని షరతు పెట్టింది.



# కశ్మీర్‌లోకి 10వేల మంది ఉగ్రవాదుల తరలింపు

- **నసీర్ మాద్నీ సంచలన వ్యాఖ్యలు**

**లాహోర్, ఆగస్ట్ 19 :**

పాక్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఓ మత బోధకుడు చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. పంజాబ్ ప్రావిన్స్‌లోని బహావల్‌నగర్‌లో ఈనెల 14న జరిగిన సమావేశంలో ప్రజలనుద్దేశించి ప్రసంగించిన నసీర్ మాద్నీ అనే ఆ బోధకుడు కశ్మీర్ గురించి పలు సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఉగ్ర సంస్థ లష్కర్‌ఎతొయిబా(ఎల్‌ఈటీ) చీఫ్ హఫీజ్ సయీద్ కశ్మీర్‌లోకి పదివేల మంది ఉగ్రవాదులను పంపించినట్టు చెప్పాడు. దీంతో, కశ్మీర్‌లో ఉగ్ర నెట్‌వర్క్ వ్యాప్తిపై ఆందోళన వ్యక్తం అవుతోంది. హఫీజ్ సయీద్ సారథ్యంలోని ఎల్‌ఈటీ భారత్‌లో అనేక దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి అతడిపై పలు కేసులు నమోదయ్యాయి. 26/11 దాడుల్లో పాల్గొన్న పాక్ ఉగ్రవాదులు సముద్ర మార్గంలో ముంబైలోకి ప్రవేశించి నాలుగు రోజులపాటు మారణ హోమం సృష్టించారు. ఈ ఉగ్రవాద దాడిలో 166మంది మరణించగా 300మంది గాయపడ్డారు. ఇక గతేడాది పహల్గాం దాడిలో 26మంది సాధారణ పౌరులు చనిపోయిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి జమ్ము లోని కోర్టు హఫీజ్‌పై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఐక్యరాజ్య సమితి, అమెరికా కూడా ఎల్‌ఈటీని ఉగ్రవాద సంస్థగా ప్రకటించాయి.



# పరీక్షల నిర్వహణలో సమగ్ర సంస్కరణలు తేవాలి

- **'నీట్' లీక్ వ్యవహారంలో సుప్రీం విచారణ**

**న్యూఢిల్లీ, ఆగస్టు 19 , సిరి న్యూస్:**

'నీట్' ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం, జాతీయ పరీక్షల సంస్థలో సంస్కరణలకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పరీక్షల నిర్వహణలో శాశ్వత, సమగ్ర సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని కోర్టు స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణకు పటిష్ట వ్యవస్థ అవసరమని అభిప్రాయపడింది. ఎన్‌టీఏలో చేపట్టిన సంస్థాగత సంస్కరణలు, ప్రశ్నపత్రాల భద్రత, పరీక్షల పారదర్శకత, సైబర్ భద్రత తదితర అంశాలపై పూర్తి వివరాలను అఫిడవిట్‌లో పొందుపరచాలని సుప్రీంకోర్టు కోరింది. కేవలం తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ ఆరాధే ధర్మాసనం ఈ వ్యవహారంపై విచారిస్తోంది. ఎన్‌టీఏలో సంస్కరణలను తాము పర్యవేక్షిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా వ్యవస్థాగత మార్పులు అవసరమని పేర్కొంది. ఎన్టీయేను సంస్థాగతంగా బలోపేతం చేయాలని, 'నీట్' పరీక్షల భద్రతకు శాశ్వత కమిటీ అవసరమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. విద్యార్థుల భవిష్యత్తు, విశ్వసనీయత కోసం ఎన్టీయేలో నిర్మాణాత్మక మార్పులు చేయాలని సూచించింది. నీట్ 2026 ప్రశ్నపత్రం లీక్ నేపథ్యంలో పరీక్ష రద్దు చేయాల్సి రావడం, విద్యార్థులు ఎదుర్కొన్న ఇబ్బందుల తర్వాత ఎన్టీయే పనితీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎన్టీయేలో శాశ్వత సంస్కరణలు అమలు చేయడంపై సుప్రీంకోర్టు దృష్టి సారించింది.

# కేంద్ర ప్రభుత్వంపై ఖర్గే తీవ్ర విమర్శలు..

- **విద్యార్థులు, యువత సమస్యలపై సీడబ్ల్యూసీలో కీలక చర్చ**

**సిరి న్యూస్**



ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో ఉన్నత విద్య సామాన్యులకు భారంగా మారుతోందని, ప్రముఖ విద్యాసంస్థలన్నీ క్రమంగా ఆర్‌ఎస్‌ఎస్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయని ఆయన ఆరోపించారు. చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు పేపర్ లీకేజీలు, రిక్రూట్‌మెంట్ పరీక్షల కుంభకోణాలే స్వాగతం పలుకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ, నిర్లక్ష్య వైఖరి వల్ల యువత రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలపాల్సిన దుస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా యువత లేవనెత్తిన అసలైన సమస్యలకు సమాధానం చెప్పకుండా తప్పించుకున్నారని ఖర్గే విమర్శించారు. యువత భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ 'విద్య నుంచి ఉపాధి వరకు రోడ్‌మ్యాప్'ను రూపొందించాల్సి ఉందన్నారు. అలాగే అయోధ్య రామాలయం విరాళాల చోరీ వివాదంపై స్పందిస్తూ, నిధుల గోల్‌మాల్‌పై నిష్పాక్షిక విచారణ జరిపించి బాధ్యులను జవాబుదారీ చేయాలని డిమాండ్ చేశారు.

# జెన్ జీపై మోదీ సర్కార్ ఫోకస్

- **మంత్రుల సోషల్ మీడియా పనితీరుపై ప్రధాని సమీక్ష**
- **మంత్రుల డిజిటల్ రిపోర్ట్ కార్డులపై సమీక్ష**
- **ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ పనితీరుపై అంచనా**
- **ఎంగేజ్‌మెంట్ ఆధారంగా ర్యాంకింగ్స్**
- **యువతతో అనుసంధానానికి ఇన్‌స్టాగ్రామ్‌పై దృష్టి**
- **ప్రజలతో నిరంతర సంభాషణకు మంత్రులకు సూచన**

**న్యూఢిల్లీ, ఆగస్టు 19, సిరి న్యూస్:**

కేంద్ర కేబినెట్ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మంత్రుల సోషల్ మీడియా పనితీరుపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. మే 1 నుంచి ఆగస్టు 15 వరకు ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వేదికలపై మంత్రులు చేసిన పోస్టులు, వాటికి వచ్చిన లైక్స్, కామెంట్లు, మొత్తం ఎంగేజ్‌మెంట్‌ను పరిగణనలోకి తీసుకుని డిజిటల్ రిపోర్ట్ కార్డును రూపొందించారు. ఈ ర్యాంకింగ్స్‌లో ప్రధాని మోదీ అగ్రస్థానంలో నిలిచారు.

**ఎంగేజ్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి**

మంత్రుల సోషల్ మీడియా పనితీరును అంచనా వేయడంలో కేవలం ఫాలోవర్ల సంఖ్యకే పరిమితం కాలేదు. పోస్టులకు వస్తున్న స్పందన, లైక్స్, కామెంట్లు, ప్రజలతో మంత్రులకు ఉన్న అనుసంధానం, మొత్తం ఎంగేజ్‌మెంట్‌ను ప్రధానంగా పరిగణనలోకి తీసుకున్నారు. ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో డిజిటల్ మీడియా కీలకంగా మారిందని సమావేశంలో ప్రస్తావించారు.

**జెన్ జీతో కనెక్షన్**

దేశంలో యువత సంఖ్య అధికంగా ఉన్న నేపథ్యంలో వారితో అనుసంధానమయ్యేందుకు సోషల్ మీడియాను సమర్థంగా వినియోగించాలని మోదీ సూచించారు. ముఖ్యంగా జెన్ జీని ఆకట్టుకునేలా ప్రభుత్వ కార్యక్రమాలు, విధానాలను సులభమైన, ఆసక్తికరమైన కంటెంట్ ద్వారా వారికి చేరువ చేయాలని దిశానిర్దేశం చేశారు.



**ఇన్‌స్టాగ్రామ్‌పై మోదీ ఫోకస్**

ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు ఇన్‌స్టాగ్రామ్‌లో మంత్రులు చురుగ్గా వ్యవహరించాలని ప్రధాని సూచించారు. కేవలం అధికారిక ప్రకటనలు, కార్యక్రమాల వివరాలను పోస్టు చేయడం కాకుండా యువతను ఆకట్టుకునే విధంగా కంటెంట్‌ను రూపొందించాలని చెప్పారు.

**ప్రజలతో నిరంతర సంభాషణ**

మంత్రులు తమ సోషల్ మీడియా ఖాతాలను మరింత ఇంటరాక్టివ్‌గా మార్చుకోవాలని మోదీ సూచించారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలను తెలుసుకుంటూ వారితో నిరంతరం సంభాషించే విధంగా సోషల్ మీడియా వ్యూహాలను రూపొందించుకోవాలని చెప్పారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య డిజిటల్ అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా మంత్రులు పనిచేయాలని దిశానిర్దేశం చేసినట్లు సమాచారం.

# పూర్తి వందేమాతరంపై సీడబ్ల్యూసీ సంచలన నిర్ణయం

- **కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (CWC) సమావేశంలో దేశ సమగ్రత, సమాఖ్య వ్యవస్థ మరియు పార్లమెంటరీ ప్రాతినిధ్యంపై పలు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.**

**సిరి న్యూస్**

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (CWC) సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఢిల్లీలోని ఇందిరా భవన్ వేదికగా ఈ రోజు (19082026)CWC సమావేశం జరిగిన విషయం తెలిసిందే. దేశ సమగ్రత, సమాఖ్య వ్యవస్థ, పార్లమెంటరీ ప్రాతినిధ్యంపై పలు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియను సీడబ్ల్యూసీ తీవ్రంగా వ్యతిరేకించింది. లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచకుండా, ప్రస్తుతం ఉన్న 543 స్థానాల పరిమితిని అలాగే కొనసాగించాలని పార్టీ డిమాండ్ చేసింది.

జనాభా ప్రాతిపదికన చేపట్టే డీలిమిటేషన్ వల్ల జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేసింది. మహిళా రిజర్వేషన్ల అమలును డీలిమిటేషన్ ప్రక్రియతో ముడిపెట్టడం సరికాదని, ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాల్లోనే తక్షణమే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ నాయకత్వం స్పష్టం చేసింది. అలాగే 'వందేమాతరం' జాతీయ గీతాలాపనపై కొనసాగుతున్న వివాదంపై చర్చిస్తూ, 1937 నాటి సీడబ్ల్యూసీ తీర్మానానికి అనుగుణంగా మొదటి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలనే విధానానికి కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటించింది. మరోవైపు సరిహద్దుల్లో చైనా దురాక్రమణలు, చొరబాట్ల వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని సీడబ్ల్యూసీ తీవ్రంగా తప్పుబట్టింది.

సరిహద్దుల్లోని వాస్తవ పరిస్థితులను దేశ ప్రజలకు వెల్లడించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తింది. భారత భూభాగాన్ని ఆక్రమించేందుకు చైనా చేస్తున్న కుట్రలపై ప్రధాని నరేంద్ర మోదీ మౌనం వీడి దేశానికి స్పష్టమైన సమాధానం చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు. జాతీయ భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని, ఈ అంశంపై పార్లమెంట్‌లో లోతైన చర్చ జరగాలని తీర్మానించారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని, పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సీడబ్ల్యూసీ పిలుపునిచ్చింది.





# కోల్‌కతా హోటల్‌లో అగ్నిప్రమాదం

- **అర్ధరాత్రి వేళ ఘటన.. 9మంది మృత్యువాత**
- **మృతులు బంగ్లాదేశీయులుగా గుర్తింపు**

**కోల్‌కతా, ఆగస్టు 19, సిరి న్యూస్ :**

పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని మీర్జా గాలిబ్ వీధిలో ఉన్న ఓ హోటల్‌లో మంగళవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది. ఆ దుర్ఘటనలో ఓ చిన్నారి సహా తొమ్మిదిమంది చనిపోయినట్లు పోలీసులు వెల్లడించారు. రాత్రి 1.45 నిమిషాలకు ప్రమాదం చోటుచేసుకున్నది. అగ్నిమాపక సిబ్బందితోపాటు పోలీసులు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. గాయపడిన వారిని సమీప హాస్పిటల్‌కు తరలించారు. దట్టమైన పొగ కమ్ముకోవడంతో పై అంతస్తులకు చేరుకోవడానికి అగ్నిమాపక సిబ్బంది ఇబ్బందిపడ్డారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. న్యూ మార్కెట్ ప్రాంతంలోని ఫ్రీ స్కూల్ వీధిలో ఈ హోటల్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో మృతి చెందిన వారందరూ బంగ్లాదేశీయులేనని అగ్నిమాపక శాఖ తెలిపింది. వైద్యం కోసం వారు కోల్‌కతాకు వచ్చారని అధికారులు తెలిపారు. ఏసీ పేలడంతో మూడో అంతస్తులో మంటలు చెలరేగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. అయితే, ఘటనకు గల కారణం ఇంకా వెల్లడించలేదు. మంటలు చెలరేగగానే హోటల్‌లోని కొందరు బయటకు పరుగుతీశారు. అగ్నికీలలు చుట్టూ ఉన్న ఇళ్ల వైపు వ్యాపించడంతో ప్రజలు హాహాకారాలు చేశారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని నాలుగు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు. లోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చారు. దట్టమైన పొగ వ్యాపించడంతో సహాయ కార్యక్రమాలకు ఇబ్బంది కలిగిందని ఓ పోలీసు అధికారి తెలిపారు. కాగా, రెండు రోజుల క్రితం బిర్భూమ్ జిల్లాలోని ఓ హోటల్ అగ్నిప్రమాదం సంభవించి ఎనిమిదిమంది మరణించగా పలువురు గాయపడిన విషయం విదితమే.



# కేంద్రంపై కాంగ్రెస్ పోరుబాట

- **నీట్ లీకేజీ, రామ మందిర విరాళాలపై దేశవ్యాప్త ఆందోళనలకు నిర్ణయం**
- **క్షేత్రస్థాయిలో నిరసనలు చేపట్టాలని సీడబ్ల్యూసీ తీర్మానం**
- **543 లోక్‌సభ స్థానాల కొనసాగింపునకు డిమాండ్**
- **నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకించిన కాంగ్రెస్**
- **800 నగరాలకు 'ఛాత్రోం కీ గూంజ్' విస్తరణ**
- **చైనా చొరబాట్లపై కేంద్రాన్ని నిలదీసిన సీడబ్ల్యూసీ**

**న్యూఢిల్లీ, ఆగస్టు 19, సిరి న్యూస్:**



కేంద్ర ప్రభుత్వంపై రాజకీయ పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ, రామ మందిర విరాళాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలను ప్రజల్లోకి తీసుకెళ్లి దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని కాంగ్రెస్ కార్యవర్గ కమిటీ (సీడబ్ల్యూసీ) తీర్మానించింది. పార్లమెంటులో నీట్ అంశంపై విపక్షాల ఐక్యత కారణంగా కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గిందని, దీనిని తమ విజయంగా పార్టీ అభివర్ణించింది.

**543 స్థానాలకే కాంగ్రెస్ మద్దతు**

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదనను కాంగ్రెస్ మరోసారి వ్యతిరేకించింది. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాలను యథాతథంగా కొనసాగించాలని సీడబ్ల్యూసీ స్పష్టం చేసింది. మహిళా రిజర్వేషన్లను కూడా ఇదే సంఖ్యలోని స్థానాల్లో అమలు చేయాలని పేర్కొంది. నియోజకవర్గాల సంఖ్య పెంపునకు తాము అంగీకరించబోమని తేల్చిచెప్పింది.

**800 నగరాలకు యువత కార్యక్రమం**

విద్యార్థులు, యువతను లక్ష్యంగా చేసుకుని రాహుల్ గాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న 'ఛాత్రోం కీ గూంజ్' కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా 800 నగరాలు, పట్టణాలకు విస్తరించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా నిర్వహించే పలు కీలక సమావేశాల్లో రాహుల్ గాంధీ స్వయంగా పాల్గొననున్నారు.

**చైనా చొరబాట్లపై ప్రశ్నలు**

అరుణాచల్‌ప్రదేశ్‌లో చైనా చొరబాట్ల ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన స్పందన ఇవ్వాలని సీడబ్ల్యూసీ డిమాండ్ చేసింది. దేశ విదేశాంగ విధానం పలు అంశాల్లో విఫలమైందని విమర్శించింది. జాతీయ భద్రతకు సంబంధించిన అంశాలపై కేంద్రం ప్రజలకు సమాధానం చెప్పాలని కోరింది.

**పార్టీ కార్యాచరణపై కీలక నిర్ణయాలు**

కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను ముమ్మరం చేయాలని సీడబ్ల్యూసీ నిర్ణయించింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కాంగ్రెస్ సీనియర్ నేతలు కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్ మీడియాకు వెల్లడించారు.

## ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి







**పటాన్ చెరు, ఆగస్టు 19, (సిరి న్యూస్):**

నియోజక వర్గంలోని ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని.. ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణం లోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను అంది పుచ్చుకున్నప్పు డే మనుగడ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి, మాజీ అధ్యక్షులు కృష్ణ యాదవ్, ప్రతినిధులు పవన్, వీరేశం, రాజేశ్వర్, రజనీకాంత్, సుధాకర్, అశోక్, కార్తీక్ గౌడ్, నరసింహ, సునీల్, శంకర్, రవీందర్, సతీష్, సదానందం, అశోక్, మహిపాల్ రెడ్డి, వీరన్న, నరసింహ, పరమేశ్వరరావు, మురళి, నరేందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ఫోటోగ్రఫీ సందడి..

- **ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా..**
- **ఫోటోగ్రాఫర్ల ఐక్యతే బలం..**
- **నూతన కార్యవర్గానికి సన్మానం..**
- **కుటుంబ భరోసా'కు ప్రశంసలు..**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (సిరి న్యూస్)**

ఫోటోగ్రఫీ రంగం జ్ఞాపకాలను చిత్రాలుగా భద్రపరుస్తూ సమాజంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం, ఐక్యత, కుటుంబ భరోసాకు ప్రాధాన్యం ఇవ్వాలనే సందేశంతో బెల్లంపల్లిలో ప్రపంచ ఫోటోగ్రఫీ 187వ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి పద్మశాలి భవన్‌లో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరీ స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగేర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాతరీ స్వామి మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు ఐక్యంగా ఉంటే తమ సమస్యల పరిష్కారానికి మరింత బలం చేకూరుతుందని తెలిపారు. ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు భరోసా కల్పించే కుటుంబ భరోసా పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉందని కొనియాడారు. అనంతరం బెల్లంపల్లి ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడు ఆకుల వేణు, ప్రధాన కార్యదర్శి గజెల్లీ రఘు, కోశాధికారి మదుపు విక్రమ్లను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కుంభాల రాజేష్, జిల్లా కార్యదర్శులు ఆకునూరి రాజ కుమార్, రుకుం ప్రసాద్, గౌరవ సభ్యులు కాంపెల్లి విజయ్, పట్నం చక్రధర్, దుంద్ర మహేందర్, ఫోకస్ ప్రేమ్, నస్పూరి సందీప్, ధర్మేందర్, చింటూ, బాపన్న, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళల విద్యతోనే ఆర్థిక, సామాజిక పురోగతి

ముున్సిపల్ వైస్ చైర్మెన్ ఆకుల చిట్టిబాబు ముదిరాజ్

**జోగిపేట, ఆగస్టు 19 (సిరి న్యూస్):**



మహిళలు విద్యవంతులైనప్పుడే దేశం నిజమైన ఆర్థిక, సామాజిక పురోగతి సాధిస్తుందని అందోల్–జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మెన్ ఆకుల చిట్టిబాబు అన్నారు. బుధవారం అందోల్‌లోని కస్తూర్బ గాంధీ బాలికల పాఠశాలలో జిల్లా మహిళ శిశు సంక్షేమ సాధికారత శాఖ ఆద్వర్యంలో భేటి బచావో భేటి పడావో కార్యక్రమంలో భాగంగా బాలికల సాధికారిత–భద్రతపై అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్ల పుట్టకను గౌరవించడంతో పాటు ప్రతి బాలికను నాణ్యమైన విద్యను అందించి ప్రోత్సహించడం మనందరి బాధ్యత అన్నారు. విద్యా ద్వారానే బాలికలు తమ భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవడంతో పాటు లక్ష్యాలను ఏర్పర్చుకుని వాటిని సాధించే దిశగా ముందుకు సాగుతారన్నారు. విద్యార్థీనీలు తమ చుట్టు ఉన్న పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. ప్రమాదకర పరిస్థితులు ఎదురైనప్పుడు నమ్మకమైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారలను సంప్రదించాలన్నారు.అపరిచిత వ్యక్తులతో ఆన్‌లైన్‌లో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకొకూడదని వారు తెలిపారు. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొవాలన్నారు. అనంతరం విద్యార్థీనీలకు శానిటరీ ప్యాడ్ బ్యాంక్ కింద 3 వేల శానిటరీ ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి, జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ సమన్వయకర్త పల్లవి, ఎస్ఐ–2 దుర్గయ్య, సీడీపీవో మధులిక, ఎంఈవో బండి కృష్ణ, మాజీ కౌన్సిలర్ పి.ప్రవీణ్ కుమార్, ఎస్‌వోలు జ్యోతి, సుకన్య, మెడికల్ ఆఫీసర్ శంకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, విద్యార్థీనీలు పాల్గొన్నారు.

# గీతంలో ఘనంగా ఫార్మకాలజీ దినోత్సవం

- **అతిథిగా పాల్గొని, కీలకోపన్యాసం చేసిన ఐఐసీటీ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణమూర్తి శ్రీనివాసన్**

**పటాన్ చెరు, ఆగస్టు 19, (సిరి న్యూస్):**





హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ (జీఎస్పీ), 'మెరుగైన ఆరోగ్యం కోసం ఔషధ ఆష్కరణను ప్రోత్సహించడం' అనే ఇతివృత్తంతో రెండవ జాతీయ ఫార్మకాలజీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. భారతీయ ఫార్మకాలజీ వ్యవస్థాపకుడైన కల్నల్ ఆర్.ఎన్.చోప్రాను స్మరిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం, ఔషధ ఆవిష్కరణను ముందుకు తీసుకెళ్లడంలో, ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడంలో ఫార్మకాలజీ పోషిస్తున్న కీలక పాత్రను ప్రముఖంగా చాటింది. హైదరాబాదులోని సీఎస్ఐఆర్–ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణమూర్తి శ్రీనివాసన్ ముఖ్య అతిథిగా హాజరై, ఈ–అబ్ స్ట్రాక్ట్ పుస్తకాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. 'ఔషధ ఆవిష్కణలో ప్రీక్లినికల్ ఫార్మకాలజీ: అంతర్దృష్టులు, సవాళ్లు, పురోగతులు, అవకాశాలు' అనే అంశంపై ఆయన ప్రసంగిస్తూ, ఔషధ ఆవిష్కణ, ప్రీక్లినికల్ నమూనాలు సమర్థత, భద్రత, ఎక్స్ పోజర్, అభివృద్ధి చెందుతున్న విధానాలు, పరిశోధనను సమర్థవంతమైన మందులుగా మార్చడంలో ఎదురయ్యే సవాళ్లపై విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. వర్ధమాన ఫార్మసిస్టులు నూతన ఆవిష్కరణలను స్వీకరించాలని, శ్రేష్ఠతను సాధించాలని, ఫార్మాస్యూటికల్ పరిశోధన, ఆరోగ్య సంరక్షణకు అర్థవంతంగా దోహదపడాలని ఆయన పిలుపు నిచ్చారు. ఫార్మకాలజిస్టుల పాత్రను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, మెరుగైన ఆధారాలు, మెరుగైన నిర్ణయాలు, వేగవంతమైన అనువాదం, మెరుగైన ఆరోగ్యాన్ని సాధించడమే అంతిమ లక్ష్యమని ఆయన అన్నారు. 'ఔషధ ఆవిష్కరణ ను మెరుగైన ఆరోగ్యం కోసం ఆధారాలుగా మార్చే వారధి యే ప్రీ క్లినికల్ ఫార్మకాలజీ' అని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకలలో భాగంగా, ఫార్మకాలజీ, ఔషధ ఆవిష్కరణకు సంబంధించిన అంశాలపై ఒక ఈ–పోస్టర్ ప్రజెంటేషన్ నిర్వహించారు. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, పరిశోధకులు చురుకుగా పాల్గొని తమ జ్ఞానాన్ని, సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ పోటీ కోసం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వచ్చిన 120కి పైగా ఈ–పోస్టర్లను పరిశీలించి, వాటిలో మూడు అత్యుత్తమైన వాటిగా ఎంపిక చేసి, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతు లతో పాటు జ్ఞాపికలు, ఐదు వేలు, మూడు వేలు, రెండు వేల రూపాయల నగదు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమం, విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు తదితరులు ప్రముఖ నిపుణులతో సంభాషించడానికి, ఫార్మకాలజీ, ఫార్మాస్యూటికల్ పరిశోధనలలో అభివృద్ధి చెందుతున్న అవకాశాలు, సవాళ్ల పై అవగాహన పొందడానికి ఒక ఆసక్తికరమైన వేదికను అందించింది. బీ.ఫార్మసీ చివరి ఏడాది విద్యార్థిని రిధిమ స్వాగత నృత్యంతో కార్యక్రమం ప్రారంభం కాగా, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ సోనియా రాణి స్వాగతోపన్యాసం చేశారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్, కార్యక్రమ ఛైర్ పర్సన్ ప్రొఫెసర్ జి.శివకుమార్, అతిథిని సత్కరించి, వందన సమర్పణ చేశారు. శాస్త్రీయ ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో, మెరుగైన ఆరోగ్య ఫలితాల కోసం సురక్షితమైన, మరింత ప్రభావవంతమైన ఔషధాలను అభివృద్ధి చేయడంలో ఫార్మకాలజీ ప్రాముఖ్యతను ఈ వేడుక పునరుద్ఘాటించింది.

# ఫోటోగ్రాఫర్లు చరిత్రను, జ్ఞాపకాలను భద్రపరిచే కళాకారులు





నీలం మధు ముదిరాజ్

**పటాన్ చెరు ఆగస్టు 19, (సిరి న్యూస్);**

చరిత్ర ను భద్ర పరచే కళాకారులు గా నేటి ఫోటో గ్రాఫర్ లను చెప్పుకోవచ్చు నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం నాడు ఆయన ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా ఫోటోగ్రాఫర్ల దినోత్సవం.. జెండా ఎగుర వేసి, కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న నీలం. గతంలో నీలం మధు చేయించిన హెల్త్ ఇన్సురెన్సులు తమకు ఎంతో ఉపయోగ పడ్డాయని గుర్తు చేసుకున్న ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు. ఒక ఫోటో అనేది కేవలం ఒక చిత్రం కాదని, అది ఒక కాలానికి, ఒక సంఘటనకు, ఒక జ్ఞాపకానికి శాశ్వత సాక్ష్యంగా నిలుస్తుందని అ ఫోటో మన జీవితంలోని ముఖ్యమైన ఘట్టాలను భవిష్యత్ తరాలకు అందించే గొప్ప బాధ్యతను ఫోటోగ్రాఫర్లు నిర్వర్తిస్తున్నారని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ కొనియాడారు. బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ కార్యాలయంలో వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగురవేసి, కేక్ కట్ చేసి ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.. సమాజంలో జరిగే ప్రతి ముఖ్యమైన కార్యక్రమం, ప్రజా ఉద్యమం, సామాజిక పరిణామం, కుటుంబ వేడుకలను చిత్రాల రూపంలో భద్రపరచడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర ఎంతో కీలకమని నీలం మధు అన్నారు. ఎన్నో సంవత్సరాలు గడిచిన తర్వాత కూడా నాటి జ్ఞాపకాలను కళ్లముందు నిలిపేది ఫోటోగ్రఫీ అని పేర్కొన్నారు. అందుకే ఫోటోగ్రఫీ వృత్తిని ఎంచుకుని సేవలందిస్తున్న వారిని అభినందిస్తున్నట్లు తెలిపారు. ఫోటోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తన వంతు సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని గతంలో తాను చేయించిన హెల్త్ ఇన్సూరెన్సు కార్యక్రమాన్ని గుర్తుచేసుకున్నారు.. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం, వారి వృత్తిపరమైన అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాజేశ్వర్, ఇస్నాపూర్ ప్రెసిడెంట్ నరేందర్, శ్రీధర్, ప్రధాన కార్యదర్శి సందీప్, కౌన్సిలర్స్ సంఘన్న గారి గోపాల్, దస్తగిరి, లక్ష్మా రెడ్డి, మురళి, కృష్ణ యాదవ్, శంకర్, పవన్, రవి, రాజేష్, ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేనెంబర్ 12 పై రెవెన్యూ నజర్ ఆర్ ఐ క్షేత్రస్థాయి పరిశీలన

**అమీన్ పూర్ ఆగస్టు 19 సిరి న్యూస్**




అమీన్ పూర్ మండల పరిధిలోని పటేల్ గూడా సర్వేనెంబర్ 12 ప్రభుత్వ భూమిపై రెవిన్యూ అధికారులు బుధవారం ప్రత్యేక నిఘా పెట్టి అకస్మిక తనిఖీలు చేపట్టారు. రంగంలోకి అధికారుల బృందం రెవిన్యూ ఆర్ ఐ సంగీత ఆధ్వర్యంలో సర్వేయర్ల బృందం క్షేత్రస్థాయి పరిశీలనకు దిగింది. అక్రమ నిర్మాణాల గుట్టు రట్టు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన పలు అక్రమ ప్రహరీ నిర్మాణాలను కట్టడాలను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ ఐ వివరణ కోరగా పటేల్ కూడా పరిధిలోని సర్వే నంబర్ 12 లో వేసిన ఫ్రీ కాస్ట్, ప్రహరిని సర్వేయర్ తో కలిసి విజిట్ చేశామని తెలిపారు.ప్రభుత్వ భూమి, లేదా, అని క్షుణ్ణంగా పరిశీలించామని తెలిపారు. అక్రమంగా నిర్మించిన ప్రహరి ప్రభుత్వ భూమి అయితే తాసిల్దార్ కు, ఫిర్యాదు చేసి తొందర్లోనే కూల్చివేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్-2026 రెండవ దశ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కార్యశాల.





- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.
- ఎస్.ఐ.ఆర్ లో పనిచేసిన వారిని అభినందించిన ఎం.పి ఈటల.
- పార్టీలకు అతీతంగా మానవ సంబంధాలను పెంచుకోవాలి.

**కొంపల్లి.ఆగష్టు.(సిరి న్యూస్).**

భారత ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ఓటరు సవరింపు 2026 మొదటి దశ పూర్తి చేసుకుని డ్రాఫ్ట్ లిస్ట్ విడుదల చేసిన సందర్భంగా రెండవ దశలో నిర్వహించాల్సిన కార్యాచరణ గురించి బుధవారం నాడు కొంపల్లి డివిజన్ పరిధిలోని ఏ.ఎం.ఆర్ గార్డెన్ ప్రాంగణంలో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ ఎస్.ఐ.ఆర్ కన్వీనర్ శివాజీ రాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీ స్థాయి కార్యశాల ఏర్పాటు చేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈటల రాజేందర్ మాట్లాడుతూ బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజా క్షేత్రంలో ప్రజల కష్టసుఖాలలో వారికి అండగా ఉంటూ రాబోయే రోజులలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ రెండిట్లో కాషాయ జెండా ఎగిరే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త నాయకుడు కృషి చేయాలని సూచించారు.రాబోయే స్థానిక ఎన్నికలకు ఈ ప్రత్యేక ఓటరు సవరింపు కార్యక్రమం ఆరంభ ప్రక్రియ ఇందులో బాధ్యత కలిగిన కార్యకర్తలు నాయకులు అందరూ పాల్గొని ఓటర్లకు అవగాహన కల్పించి కొత్త ఓటరు రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల ప్రక్రియలో మరియు గెలుపు ఓటములలో ముఖ్యపాత్ర పోషించేది బి.ఎల్.ఏ.2లు అని ప్రతి బూతులో పన్నా ప్రముఖ్ ఏర్పాటు చేసుకొని ఓటరు గుర్తింపు కార్యక్రమం చేపట్టి ఈ మేడ్చల్ అర్బన్ జిల్లాలో పరిధిలో అత్యధిక డివిజన్లు గెలవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.మల్లారెడ్డి.దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి నాగరాజు. ఉపాధ్యాయ సెల్ కన్వీనర్ సుమన్ రావు.కుత్బుల్లాపూర్ సర్ కన్వీనర్ నందనం దివాకర్.జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేష్ ఉపాధ్యక్షులు రాజిరెడ్డి.గరిగె శేఖర్.మార్చాల అధ్యక్షులు శేఖర్ యాదవ్.వెంకటేష్ నాయక్.మల్లేష్.సుధాకర్.కొంపల్లి డివిజన్ అధ్యక్షుడు పెద్దబుద్ధుల సతీష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం కష్టపడినా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# భూములిస్తే రోడ్డున పడేస్తారా

- తహసిల్దార్ ఆఫీస్ ముట్టడించిన రైతులు
- 421 ఎకరాలు గుంజుకున్నారు
- 600 గజాల ప్లాట్ ఎగ్గొట్టారు
- మాటలన్నీ ఉట్టియే
- రైతుల బతుకులు బుగ్గయే



**జిన్నారం ఆగస్టు 19 సిరి న్యూస్**

జిన్నారం మండల కేంద్రంలో లోని సర్వే నంబర్ 1 రైతుల భూమి విస్తీర్ణం 421 ఎకరాల విషయంలో బుధవారం రైతులంతా కలసి తహసిల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్ష కూర్చోవడానికి రైతులంతా సిద్ధమయ్యారు. విషయాన్ని గమనించిన తహసిల్దార్ పోలీసులకి సమాచారం ఇవ్వడంతో దీక్ష చేయనివ్వకుండా పోలీసులు అడ్డుకున్నారు. స్పందించిన తాసిల్దార్ రైతులతో కలిసి సుమారు రెండు గంటలసేపు సుదీర్ఘంగా చర్చించి, కలెక్టర్ కు మరియు ఆర్డీవోకు ఫోన్ చేసి రెండు రోజులలో మీ ప్రాబ్లం సాల్వ్ చేస్తామని రైతులకు తెలియపరిచారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నెరవేరని హామీలు భూములు ఇచ్చిన ప్రతి రైతుకు పరిహారంగా హెచ్ఎండిఏ లేఔట్ లో 600 గజాల ప్లాట్లు ఇస్తామని అప్పట్లో అధికారులు పాలకులు నా మొబైల్ కారు గాని రైతులను మాత్రం నట్టేట ముంచారని తెలిపారు. ఏలు గడుస్తున్న ప్లాట్లు కేటాయించకపోవడం ప్రస్తుత అధికారులు పట్టించుకోకపోవడంతో ఆశ్రయించిన రైతులు తాసిల్దార్ కార్యాలయం ముందు భారీ ధర్నాకు దిగాం అని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో టీజీఐసీకి రైతుల నుండి భూములను అప్పనంగా లాగేసుకున్నారణి రైతులు కన్నీరు మున్నీరయ్యారు. అప్పటినుండి రైతులు పోరాడుతూనే ఉన్నారు. రైతులంతా కలిసి హైకోర్టు లో ఫిర్యాదు చేసినప్పటికీ, కోర్టు స్టే ఇచ్చిన ఇంజనీరింగ్ కంపెనీకి 36 ఎకరాల భూమిని కేటాయించారు, మరియు హెచ్ఎండిఏ లేఔట్ కు 80 ఎకరాల భూమిని కేటాయించినారు, మరియు టీజీఐసీకి 70 ఎకరాల భూమిని కేటాయించినారు, కోర్టు ఉత్తర్వులు ఉల్లంఘించి అధికారులు చేస్తున్నారన్న విషయాన్ని పై అధికారులకు రైతులు ఎంత చెప్పినా, పట్టించుకునే నాధుడే కరువయ్యాడని రైతులు వాపోయారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్, శ్రీనివాస్ యాదవ్ బండి మహేందర్ గౌడ్ నరసింహులు విట్టల్ రమేష్ జంగని దుర్గయ్య సుదర్శన్ నరసింహ మోర సత్తెమ్మ పోచయ్య నీలం వెంకటేష్ రాము పోతరాజు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

- లక్ష్మాపూర్ గ్రామంలో ఘనంగా నివాళులు.
- గ్రామ సర్పంచ్, బిజెపి మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్

**రామాయంపేట ఆగస్టు 19 (సిరి న్యూస్):**



రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన వీరత్వం, ధైర్యసాహసాలు, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటాన్ని నాయకులు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకుడు ఆ గ్రామ సర్పంచ్, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు నవీన్ గౌడ్మా ట్లాడుతూ తెలంగాణ చరిత్రలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడిగా ఆయనను కొనియాడారు. తన ధైర్యసాహసాలతో నాటి పాలకులను ఎదురించి, గోల్కొండ కోటను స్వాధీనం చేసుకుని తన పరిపాలనను స్థాపించిన వీరుడిగా పాపన్న గౌడ్ చరిత్రలో నిలిచి పోయారని పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించడంతో పాటు హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ సమాజానికి గౌడ కులస్తులకు ఎంతో గర్వకారణమని అన్నారు. పాపన్న గౌడ్ చరిత్ర, ఆయన పోరాట స్ఫూర్తిని భావిత రాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

# ఫోటోగ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

- రామాయంపేట లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవము.

**రామాయంపేట, ఆగస్టు 18 (సిరి న్యూస్)**




రామాయంపేట మండల కేంద్రంలో బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ డేను ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రఫీ అభివృద్ధికి విశేష కృషి చేసిన లూయిస్ డాగురె జయంతిని పురస్కరించుకుని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాగురె చిత్రపటానికి ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ.. కాలంతో పాటు ఫోటోగ్రఫీ రంగంలో ఎన్నో మార్పులు వచ్చినప్పటికీ, ఫోటోగ్రఫీని వృత్తిగా నమ్ముకుని జీవిస్తున్న వారు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ముడి సరుకుల ధరలు పెరగడంతో ఫోటోగ్రఫీ రంగంపై ఆర్థిక భారం పెరిగిందన్నారు. అదేవిధంగా సెల్‌ఫోన్లు, సోషల్ మీడియా విస్తృతంగా అందుబాటులోకి రావడంతో వృత్తిపరమైన ఫోటోగ్రాఫర్లకు అవకాశాలు తగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వివాహాలు, శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలు, వార్తా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న ఫోటోగ్రాఫర్లను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని కోరారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు, వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏటీఎంల చోరీలతో అలర్ట్.!

- రెండు ఏటిఎం లు ధ్వంసం,భారీ నగదు అపహరణ.
- ఒకే రాత్రి రెండు చోట్ల ఘటన
- గుర్తుతెలియని కారులో వచ్చిన దుండగులు.
- సీసీ కెమెరాల్లో నమోదైన చోరీ దృశ్యాలు.
- రంగంలోకి దిగిన క్లూస్ టీం. ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు.
- నిందితుల కోసం ప్రత్యేక బృందల ఏర్పాటు.
- రూ. 14లక్షల 50వేలు ఎత్తుకెళ్లినట్లు అంచనా.



**మెదక్ఆ గస్టు,19(సిరి న్యూస్)**




మెదక్ జిల్లాలో ఒకేరోజు రెండు ఏటీఎంలలో వరుస చోరీలు కలకలం రేపాయి. మంగళవారం రాత్రి రెండు ప్రాంతాల్లో ఎస్బీఐ ఏటీఎంలను గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసి నగదు అపహరించుకెళ్లారు. మెదక్ మండల పరిధిలోని మంబోజిపల్లి చౌరస్తా, చిన న్శ ంక ర ంపేట మండలం గవ్వలపల్లి, గ్రామాల్లో ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి. గవ్వలపల్లిలోని ఎస్బీఐ ఏటీఎంలో అర్ధరాత్రి దుండగులు చోరీకి పాల్పడ్డారు. అదే విధంగా మంబోజిపల్లిలోని ఎస్బీఐ ఏటీఎంలోనూ చోరీ జరిగింది. రెండు ఎటిఎం లు కూడా స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా వి కావడం అనుమానాలకు తావిస్తుంది. గుర్తుతెలియని కారులో వచ్చిన ముగ్గురు దుండగులు ఏటీఎంను పగలగొట్టి నగదు అపహరించి ట్లు తెలుస్తోంది. చోరీకి సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలాలకు చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో క్లూస్ టీం ఆధారాలు సేకరించింది. మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేసినట్లు తెలిసింది.మంబోజిపల్లి ఎటిఎం నుండి రూ 14లక్షల 50 వేలు ఎత్తుకెళ్లినట్లు అంచనా. గవ్వలపల్లి ఎటిఎం లో బ్యాంకు అధికారులు లెక్కలు పరిశీలించిన అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉందన్నారు.సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా దుండగులను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. వరుస ఘటనలతో పోలీస్ లకు సవాల్ గా మారింది. జిల్లాలో ఒకే రాత్రి రెండు ఏటీఎంలలో చోరీలు జరగడంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఏటీఎంల వద్ద భద్రతా చర్యలు, రాత్రివేళ పోలీసుల గస్తీపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బ్యాంకు సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది.వరుస చోరీలకు పోలీసుల వైఫల్యమే కారణమంటూ కొందరు ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అయితే చోరీలకు దారితీసిన కారణాలు, భద్రతా లోపాలపై పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

# ట్రిపుల్ఆర్ భూ సేకరణ వేగవంతం చేయాలి.

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.



**మెదక్ ఆగష్టు,19(సిరి న్యూస్)**



ట్రిపుల్ఆర్ భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో సమావేశ హాల్లో రింగ్ రోడ్డు కు సంబంధించి ట్రిపుల్ ఆర్ భూ సేకరణ ప్రక్రియపై నేషనల్ హైవేస్,రైల్వే, రెవిన్యూ ఆర్డీవోలు, తాసిల్దార్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రిపుల్ ఆర్ నియోజకవర్గం వారీగా భూసేకరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అవార్డు పాసైన భూముల వివరాలను భూమి రాసి పోర్టల్ లో నమోదు చేయాలని, రైతులకు పేమెంట్ జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. భూసేకరణ ప్రక్రియను ఆలస్యం చేయకుండా పూర్తి చేయడం ద్వారా రింగ్ రోడ్ నిర్మాణ పనులు త్వరగా పూర్తవుతాయని , తెలిపారు. రైల్వే డబ్లింగ్ వర్క్ మేడ్చల్ టు ముద్ఖేడ్ వివరాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి,నర్సాపూర్ రామకృష్ణ,తూప్రాన్ బావయ్య,నేషనల్ హైవేస్ మేనేజర్ రాహుల్, రైల్వే ఎస్సీ డి ధర్మారావు, రాకేష్సం బంధిత తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## కేకే కమిటీ ఏబీసీ కేటగిరీలను ఏకకాలంలో గుర్తించాలి

- ఉద్యమకారులకు న్యాయం చేస్తే మరో 10 ఏళ్లు కాంగ్రెస్ దే అధికారం.
- వెంటనే ప్రత్యేక వెబ్ సైట్ ఓపెన్ చేయాలి.
- సంగిశెట్టి క్రిస్టఫర్ మలిదశ ఉద్యమకారుడు.

**వలిగొండ ఆగస్టు 19**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఏ, బీ, సీ కేటగిరీలను ఏకకాలంలో గుర్తించాలని మలిదశ ఉద్యమకారుడు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వీలైనంత త్వరగా ఉద్యమకారులను గుర్తిస్తే ప్రభుత్వంపై ఉద్యమకారుల్లో విశ్వాసం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం జరిగితే ప్రభుత్వానికి అండగా నిలిచి మరో పది సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కొనసాగేందుకు ఉద్యమకారులు కృషి చేస్తారని క్రిస్టఫర్ అన్నారు. అలాగే ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియలో పారదర్శకత కోసం వెంటనే ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.

## అర్థిక సహాయం అందజేత.



**వలిగొండ ఆగస్టు 19** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన దొడ్డి ఎంకమ్మ చాలా రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. వారి యొక్కకుటుంబ సభ్యులకి ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు గ్రామ యువత పాల్గొన్నారు.

## ఘనంగా 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**వలిగొండ ఆగస్టు 19** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బుధవారం మండల ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం గా ర్యాలీ నిర్వహించడం జరిగింది.కేంద్ర రాష్ట్ర పథకాలు ఏదైనా ఉన్న ప్రతి ఫోటోగ్రాఫర్ సభ్యునికి అందేలా చూడాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు బొమ్మగాని వెంకటేష్, మండల అధ్యక్షులు కొండూరు రమేష్ ఉపాధ్యక్షులు జువ్వగని సుమన్ కోశాధికారి బల్లెపు కృష్ణస్వామి ప్రధాన కార్యదర్శి ఆమనగంటి శ్రీరాములు సహాయ కార్యదర్శి మిర్యాల వెంకటేష్ ప్రచార కార్యదర్శి చిట్టబోయిన తిరుమలేష్ కార్యవర్గ సభ్యులు వేలిమినేటి రమేష్,బద్దం అయ్యప్ప, దంతూరి వెంకటేశం, ఫోటోగ్రాఫర్ సభ్యులు పాల్గొన్నారు.

## కేజీబీవీ అందోల్ లో బాలికల ఆరోగ్యం, భద్రతపై అవగాహన



**అందోల్, ఆగస్టు 19** బేటీ బచావో–బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేజీబీవీ అందోల్‌లో విద్యార్థినులకు రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం, బాలికల భద్రత, సైబర్ నేరాలు, సేఫ్ టచ్–అన్‌సేఫ్ టచ్, కెరీర్ లక్ష్యాలపై అవగాహన కల్పించారు. బాలికలు విద్యతో పాటు ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ వహిస్తూ ఆత్మవిశ్వాసంతో లక్ష్యాలను సాధించాలని అధికారులు సూచించారు. ఆన్‌లైన్‌లో వ్యక్తిగత సమాచారం, పాస్‌వర్డ్‌లు, OTPలు పంచుకోవద్దని హెచ్చరించారు. రక్తహీనత నివారణకు ఐరన్‌తో కూడిన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా శానిటరీ ప్యాడ్ బ్యాంకు కింద 3,000 శానిటరీ ప్యాడ్లను విద్యార్థినులకు పంపిణీ చేశారు. వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ, సీడీపీఓ మాధులిక, ఎంఆర్వో మధుకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ తిరుపతి తదితర అధికారులు పాల్గొన్నారు.

# విద్యకు పెద్దపీట...యువతకు ఉద్యోగ వేట..





- విద్యకు పెద్దపీట!..రూ.కోట్లతో వసతుల కల్పన..
- యువతకు ఉద్యోగ బాట!.. ఉచిత శిక్షణ కేంద్రాలు..
- చెన్నూరుకు 100 పడకల ఆసుపత్రి!..
- కేసులు కాదు.. ఉద్యోగాలే లక్ష్యం!..

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 19 (సిరి న్యూస్)**

మంచిర్యాల జిల్లా, చెన్నూరు: విద్య, వైద్యం, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చెన్నూరు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. కోటపల్లి ఆశ్రమ పాఠశాలలో రూ.50 లక్షల సింగరేణి సామాజిక బాధ్యత నిధుల పనులకు శంకుస్థాపన చేశారు. కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.1.45 కోట్ల పునరుద్ధరణ పనులను ప్రారంభించారు.



చెన్నూరు, మందమర్రిలో కాకా ఫౌండేషన్ ఉచిత పోటీ పరీక్షల శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు.<విద్యకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి వివేక్ తెలిపారు. సోమనపల్లిలో రూ.250 కోట్లతో యంగ్ ఇండియా సమగ్ర పాఠశాల, చెన్నూరులో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. యువత కేసులు కాదు.. ఉద్యోగాలు లక్ష్యంగా కష్టపడి చదవాలని ఎంపీ వంశీకృష్ణ పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ భాస్కర్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, అధికారులు, ప్రజాప్రతినిధులు అధ్యాపకులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.




# కోతుల నియంత్రణపై పటిష్ట చర్యలు

- మెదక్ జిల్లాలో విపరీతమైన కోతుల బెడద.
- స్థానిక శాసనసభ్యుల, ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్రత్యేక కార్యాచరణ.
- రైతులకు కోతుల బెడదను తప్పించాలన్న విషయంలో కృతనిశ్చయంతో పనిచేయాలి.
- కోతులను పట్టి వాటిని నిర్మల్ జిల్లాకు తరలించి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ద్వారా సంతతి పెరగకుండా చూడాలి.
- మెదక్,నర్సాపూర్, తూప్రాన్,మున్సిపల్ కమిషనర్స్,అటవీ,, జిల్లా పంచాయతీ శాఖ
- సమన్వయ సమావేశంలో కలెక్టర్ వెల్లడి.

**మెదక్ ఆగష్టు,19(సిరి న్యూస్)**

మెదక్ జిల్లాలో కోతుల బెడద నివారించ డానికి స్థానిక శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో వేగవంతమైన కార్యాచరణతో ముందుకు కదలాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ సంబంధిత మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చాంబర్లో కోతుల బెడద నివారణపై డీఎఫ్ఓ జోజి, డిపిఓ యాదయ్య,మెదక్, నర్సాపూర్,తూప్రాన్ మున్సిపల్ కమిషనర్స్ తో కలెక్టర్ ప్రతిమాసింగ్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెదక్ జిల్లాలో కోతుల బెడద తీవ్ర రూపం దాల్చడంతో అనేక పర్యాయాలు రైతుల నుండి ప్రజల నుండి పంటలను ధ్వంసం చేస్తున్నాయని, ఇండ్లలో దూరి ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని, చదువుకునే విద్యార్థిని విద్యార్థులు కూడా వీటి దాడిలో గాయపడ్డ సన్నివేశాలు ఉన్నాయనీ ప్రజావాణిలో అనేక విన్నపాలు రావడం జరిగిందన్నారు.అనేకమంది ప్రజలు రైతులు కోతులతో అనేక ఇబ్బందులు ఎదు



ర్కొన్నారని వాటి నుండి పూర్తిగా విముక్తి చేయాలనే సదుద్దేశంతో క్షేత్రస్థాయిలో రైతుల పంటలను కాపాడాలని అన్నారు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, ప్రజల సహాయ సహకారాలు తీసుకోవాలని కలెక్టర్ ప్రతిమాసింగ్ మున్సిపల్ కమిష నర్లను ఆదేశించారు. కోతులను పట్టడానికి వాటిని తరలించడానికి అవసరమయ్యే నిధులపై , ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు,ప్రజల సహాయ సహకారాలు ఉంటాయన్నారు. కోతులను పట్టిన వెంటనే స్థానిక అటవీ అధికారుల ఎఫ్ఆర్ఓ సహకారంతో నిర్మల్ జిల్లాకు తరలించి కుటుంబ నియంత్రణ పద్ధతి ద్వారా వాటిని అక్కడే విడిచి పెట్టేలా చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు. కోతుల బెడద నియంత్రణ ఒక ఉద్యమంలో చేపట్టి ముందుకు వెళ్లినట్లయితే దశలవారీగా వాటి నిర్మూలించడానికి అందరి సహాయ సహకారాలు అందుతాయని తద్వారా కోతుల నియంత్రణ జిల్లాగా మెదక్ జిల్లా అని తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా అధికా రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అటవీ అధికారి జోజి, డిపిఓ యాదయ్య మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి బలం





- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- నీలం మధు ముదిరాజ్
- పటాన్ చెరు లో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం

**పటాన్ చెరు, ఆగస్టు 19,(సిరి న్యూస్)**

కార్యకర్తలే పార్టీ కి బలమని కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయి నుంచి మరింత పటిష్టం చేసి, ప్రజలకు మరింత చేరువ చేయడమే సంఘటన్ సృజన్ అభియాన్ ప్రధాన లక్ష్యమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు అన్నారు. బుధవారం పటాన్ చెరు నియోజక వర్గంలో నిర్వహించిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ తో కలిసి అశోక్ నగర్ లోని సితార హోటల్ లో పాల్గొని పార్టీ సంస్థాగత బలోపేతంపై తన అభిప్రా యాలను వెల్లడించారు. సంగారెడ్డి జిల్లాకు సంఘటన్ సృజన్ అభియాన్ పీసీసీ అబ్జర్వర్ శ్రీనివాస్ బాబు పర్యవేక్షణలో ఏఐసీసీ ఇన్‌చార్జ్‌గా వచ్చిన దీపక్ రాథోర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. డీసీసీ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియలో భాగంగా పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పదాధికారుల తో ఆయన ప్రత్యేకంగా సమావేశమై వారి అభిప్రా యాలను సేకరించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, ప్రతి కార్యకర్తకు గౌరవం, ప్రతి నాయకుడికి బాధ్యత, ప్రతి స్థాయిలో సమన్వయం ఉంటేనే పార్టీ మరింత బలపడుతుందని అన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయడంతో పాటు, ప్రజల సమస్యలను నిరంతరం తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం ముందుండాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చేయాలని కోరారు. సంఘటన్ సృజన్ అభియాన్ ద్వారా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఫ్రంటల్ ఆర్గనైజేషన్ నాయకులు, బ్లాక్, మండల అధ్యక్షులు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరుల అభిప్రాయాలను నేరుగా తెలుసుకోవడం పార్టీ భవిష్యత్ సంస్థాగత నిర్మాణానికి ఎంతో ఉపయోగప డుతుందని పేర్కొన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం, ప్రజలతో నిరంతర అనుసంధానం, క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యక్రమాల విస్తరణ అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి బూత్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలమైన సంస్థగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. సంఘటితమైన కాంగ్రెస్.. బలమైన కాంగ్రెస్.. ప్రజల కోసం పనిచేసే కాంగ్రెస్‌గా పటాన్‌చెరు నియోజక వర్గంలో పార్టీని మరింత ముందుకు తీసుకె ళ్లడమే లక్ష్యంగా పని చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, మాజీ మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద, ప్రజా ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఇంట్లో భోజనం చేసేటప్పుడు

# ఇవి ఫాలో అవుతున్నారా?

**కాలం మారుతున్న కొద్దీ అలవాట్లు మారుతున్నాయి. గతంలో నేలపై కుటుంబ సభ్యులంతా కూర్చుని సామూహికంగా ఒకేసారి భోజనం చేసేవారు. రానురానూ ఆ అలవాటు తప్పుతూ వస్తోంది. ఎవరికి ఎప్పుడు ఆకలి వేస్తే అప్పుడు తింటున్నారు. అయితే తినేటప్పుడు మంచంపై లేదా డైనింగ్ టేబుల్ పై కూర్చొని తినడం అలవాటు చేసుకున్నారు. వాస్తవానికి తినేటప్పుడు ఎంతో ప్రశాంతంగా తినాలని చెబుతుంటారు. కానీ ప్రస్తుతం మొబైల్ ఫోన్ల ప్రభావం తీవ్రంగా పడటంతో భోజనం చేసేటప్పుడు కూడా మొబైల్స్ చూసుకుంటూ.. కంగారు కంగారుగా తింటున్నారు. ఇలా చేయడం వల్ల తిన్నది త్వరగా జీర్ణం కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. తినేటప్పుడు ఇతర విషయాలపై దృష్టిపెట్టకుండా ప్రశాంత వాతావరణంలో భోజనం చేయాలని సూచిస్తున్నారు. మరోవైపు భారతీయ సంస్కృతిలో నేలపై కూర్చొని ఆహారం తినడం ఉత్తమంగా చెబుతారు. ఈ విషయం గ్రంథాలలో కూడా ఉంది. దీని వెనుక లోతైన శాస్త్రం దాగి ఉందని, నేలపై కూర్చొని తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు. బిజీ జీవితాలతో ఎలా పడితే అలా తింటున్న వారు ఇవి తెలుసుకోవాల్సిందే...**

**ఊబకాయం పెరగదు..**

నేలపై కూర్చొని తినడం వల్ల శరీరం చాలా నిటారుగా ఉంటుంది. దీని వల్ల ఆహారం తిన్నప్పుడు అది నేరుగా జీర్ణాశయం ద్వారా శరీరంలోని వివిధ భాగాలకు చేరుతుంది. మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. మొత్తం దృష్టి ఆహారంపైనే ఉంటుంది. తద్వారా మీరు అతిగా తినకుండా ఉంటారు. దీని వల్ల బరువు అదుపులో ఉండి ఊబకాయం రాదు.

**రక్త ప్రసరణ**

నేలపై కూర్చున్నప్పుడు శరీరంలోని రక్తనాళాలు సక్రమంగా పని చేస్తాయి, రక్త ప్రసరణ సక్రమంగా ఉంటుంది. ఆహారం వల్ల ఉత్పత్తి అయ్యే రక్తం ఈ గొట్టాల ద్వారా మీ తల నుంచి కాలి వరకు సులభంగా ప్రసరిస్తుంది.పైన భోజనం చేస్తున్నప్పుడు ఇది జరగదు.

**కుటుంబంలో సామరస్యం**

ఇంట్లో అందరూ కలిసి నేలపై కూర్చొని భోజనం చేస్తే కుటుంబంలో ప్రేమ పెరుగుతుంది. దీంతోపాటు ఆహారం వృథా కాదు. తినే ఆహారం విలువ తెలుస్తుంది. ఇది పాత తరం నుంచి తరువాతి తరానికి అందిస్తున్న సంస్కృతి. తినేటప్పుడు

**ఎసిడిటీ, గ్యాస్‌కి చెక్**

నేలపై కూర్చొని భోజనం చేయడం ద్వారా శరీరంలోని జీర్ణవ్యవస్థకు మంచిదని చెబుతారు. ఇలా చేయడం వల్ల ఎసిడిటీ, గ్యాస్ ఏర్పడే సమస్య ఉండదు. దీంతో పాటు ఎముకల బలహీనత, కీళ్ల నొప్పులు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మీరు రోజూ ఉదయం, సాయంత్రం నేలపై కూర్చొని ఆహారం తీసుకుంటే మీ మోకాళ్లకు వ్యాయామం జరుగుతుంది. అవి మీ శరీర బరువును ఎక్కువసేపు భరించగలవు.

**జీర్ణవ్యవస్థకు మేలు..**

కింద కూర్చున్నప్పుడు మీరు ముందుకు వంగి ఆహారం తీసుకొని ఆపై నిటారుగా ఉన్న భంగిమలో రావాలి. ఇలా చేయడం ద్వారా మీరు తిన్న ఆహారం అలిమెంటరీ కెనాల్ ద్వారా నేరుగా జీర్ణవ్యవస్థకు చేరుతుంది. దీని వల్ల కడుపునొప్పి, అజీర్ణం వంటి సమస్యల నుంచి బయటపడతారు. దీనివల్ల వెన్నెముక ఫిట్‌గా ఉంటుంది.





# వర్షాకాలం అలర్జీలకు

# ఈ జాగ్రత్తలతో చెక్!

ఎక్కువ మంది ఇష్టపడి సీజన్లలో వర్షాకాలం టాప్ ప్లేస్ లో ఉంటుంది. వర్షాకాలం వేడి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. వర్షాల్లో తడవడమంటే ఎంతో మందికి ఇష్టం. కాకపోతే ఇక్కడే ఓ సమస్య ఉంది. ఇది అనేక ఆరోగ్య సమస్యలను కూడా కలిగిస్తుంది. ఈ వర్షాకాలంలో స్కిన్ ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఎక్కువ ఉందని నిపుణులు చెబుతున్నారు. వర్షం సమయంలో వాతావరణంలో తేమ పెరుగుతుంది. దీంతో ఇది చర్మంపై బ్యాక్టీరియా, ఫంగస్ పెరగడానికి కారణమవుతుంది. ఈ బ్యాక్టీరియా, ఫంగస్ కారణంగా, మన చర్మం తడిగా ఉన్నా, బట్టలు తడిగా ఉన్నా చర్మ వ్యాధులు రావడం గ్యారంటీ. ఇది కాకుండా, కొంతమందికి వర్షాకాలంలో ఎక్కువ చెమట కూడా పడుతుంది. దీని వల్ల చర్మంపై తేమ, మురికి పేరుకుపోతుంది. ఇది స్కిన్ ఇన్ఫెక్షన్ వృద్ధి చెందడానికి అవకాశం ఇస్తుంది. దీని వల్ల వ్యాధులు వస్తాయి. ఈ సీజన్‌లో ఏయే చర్మవ్యాధులు ముప్పు పొంచి ఉన్నాయో నిపుణుల ద్వారా తెలుసుకుందాం.

**అథ్లెట్స్ ఫుట్ ఇన్‌ఫెక్షన్**

వర్షాకాలంలో అథ్లెట్స్ ఫుట్ ఇన్ఫెక్షన్ రావచ్చు. అథ్లెట్స్ ఫుట్ అనేది పాదాలలో వచ్చే ఫంగల్ ఇన్ఫెక్షన్. ఇది ముఖ్యంగా వేళ్ల మధ్య జరుగుతుంది. పాదాలు ఎక్కువసేపు తడిగా ఉన్నప్పుడు ఈ ఇన్ఫెక్షన్ వస్తుంది. వర్షాకాలంలో, ప్రజలు వర్షంలో తడిసి, ఎక్కువసేపు తడిగా ఉన్నప్పుడు, ఈ ఇన్ఫెక్షన్ వేగంగా వ్యాపిస్తుంది. ఇది పాదాల చర్మంపై దురద, మంటను కలిగిస్తుంది. వేళ్ల మధ్య పొక్కులు రావడం, పాదాల నుంచి దుర్వాసన రావడం వంటి లక్షణాలు ఉంటాయి.

**ఫంగల్ ఇన్ఫెక్షన్:**

ఫంగల్ ఇన్ఫెక్షన్ చర్మంపై ఎరుపు, దురద మచ్చలను కలిగిస్తుంది. ఈ ఇన్ఫెక్షన్ శరీరంలోని ఏ భాగానైనా వస్తుంది. దీనిని రింగ్ వార్మ్ అని కూడా అంటారు. దీని కారణంగా, చర్మంపై వృత్తాకార మచ్చలు కనిపిస్తాయి, ఇవి నెమ్మదిగా పెరుగుతాయి. ఈ ఇన్ఫెక్షన్ ఒకరి నుంచి మరొకరికి కూడా రావచ్చు. వర్షాకాలంలో తడి, మురికి బట్టలు ధరించడం వల్ల ప్రమాదం పెరుగుతుంది.

**ఈస్ట్ సంక్రమణ:**

ఈస్ట్ ఇన్ఫెక్షన్ అనేది ఫంగల్ ఇన్ఫెక్షన్. ఇది సాధారణంగా తేమ ఉన్న ప్రదేశాల్లో, చంకలు, గజ్జలు, మహిళల ప్రైవేట్ భాగాలలో సంభవిస్తుంది. వర్షాకాలంలో తేమశాతం పెరగడం వల్ల ఈ ఇన్ఫెక్షన్ ఎక్కువగా వ్యాపిస్తుంది. ఈస్ట్ ఇన్ఫెక్షన్ ప్రభావిత ప్రాంతంలో దురద, మంట కలిగిస్తుంది.

## రక్షించుకోవడం ఎలా?

- తడిగా ఉన్న షూస్ ధరించవద్దు
- హెయిర్‌బ్రష్‌లు, సాక్స్‌లు లేదా టవల్స్ ఒకరివొకరు వాడొద్దు
- రోజూ శుభ్రమైన సాక్స్ ధరించాలి
- తల స్నానం తర్వాత బాగా ఆరబెట్టాలి
- వదులైన దుస్తులు ధరించాలి
- ఎక్కువ సేపు నీటిలో ఉండరాదు
- తడిగా ఉన్న దుస్తులు ధరించవద్దు
- వర్షంలో తడిస్తే వెంటనే పొడి వస్త్రంతో తుడుచుకోవాలి
- లో దుస్తులు తప్పనిసరిగా శుభ్రంగా ఉంచుకోవాలి

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.

www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
సిరి
People's Voice వార్తపత్రిక
గురువారం
ఆగస్టు-20-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 219
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 4

# హరీష్ రావు హౌస్ అరెస్ట్‌ను ఖండించిన ఆదర్శ్ రెడ్డి

*టిమ్స్ ఆసుపత్రిని సందర్శించకుండా అడ్డుకోవడం ఎందుకు?*

రామచంద్రపురం, ఆగస్టు 19 (సిరి న్యూస్): సనత్‌నగర్ టిమ్స్ ఆసుపత్రిని సందర్శించేందుకు సిద్ధమైన మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీష్ రావును హౌస్ అరెస్ట్ చేయడాన్ని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.

2





# పాలిటెక్నిక్ విలీనాన్ని రద్దు చేయాలి

సిద్దిపేట ఉమెన్స్ పాలిటెక్నిక్ విద్యార్థుల ధర్నా

బీఆర్ఎస్ విద్యార్థి విభాగం మద్దతు.. జీవో 97ను రద్దు చేయాలి

2

పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట ఉమెన్స్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ధర్నా నిర్వహించారు. విద్యార్థుల ధర్నాకు బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను ఇతర శాఖల్లోకి విలీనం చేయడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాలిటెక్నిక్ విద్యాసంస్థలకు సుమారు ఏడు దశాబ్దాల సుదీర్ఘ చరిత్ర ఉందని, వేలాది మంది నిరుపేద విద్యార్థులు పాలిటెక్నిక్ విద్యను అభ్య సించి దేశ, విదేశాల్లోని వివిధ రంగాల్లో ఉన్నతస్థాయికి ఎదిగారని తెలిపారు. రాష్ట్రంలోని 59 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో దాదాపు 95 శాతం మంది నిరుపేద విద్యార్థులే నామమాత్రపు ఫీజులతో నాణ్యమైన ఇంజనీరింగ్ స్థాయి విద్యను డిప్లొమా స్థాయిలో అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. - సిద్దిపేట, ఆగస్టు 19 (సిరి న్యూస్)

## జహీరాబాద్ రూరల్, టౌన్ పోలీస్ స్టేషన్లు తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

జహీరాబాద్, ఆగస్టు 19 (సిరి న్యూస్): వార్షిక తనిఖీలలో భాగంగా బుధవారం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ జహీరాబాద్ రూరల్ పోలీసు స్టేషన్, టౌన్ సర్కిల్ కార్యాలయాలను సందర్శించారు.

3



## సంగారెడ్డి డీసీసీ అధ్యక్షుడి ఎంపికపై కాంగ్రెస్‌లో కసరత్తు

**పటాన్‌చెరులో కాంగ్రెస్ శ్రేణుల నుంచి అభిప్రాయాలు సేకరించిన పరిశీలకులు**

రామచంద్రపురం, ఆగస్టు 19 (సిరి న్యూస్) : సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడి నియామక ప్రక్రియలో భాగంగా పటాన్‌చెరులో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు.

3



# బొక్కస్ గావ్ సొసైటీలో.. అవినీతి లీలలు!

## సహకార సంఘం కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు

- సొసైటీ సొమ్ము వ్యక్తిగత ఖాతాలోకి బదిలీ
- రూ.11 లక్షల విలువైన చెక్కుల బౌన్స్
- రూ.12 లక్షల నిధుల మళ్లింపు..
- చర్యలు చేపట్టిన జిల్లా అధికారులు

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం పరిధిలోని బొక్కస్ గావ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అడ్డగోలుగా సాగిన ఆర్థిక అక్రమాలు, నిధుల దుర్వినియోగం వెలుగులోకి వచ్చాయి. నియమ నిబంధనలను తుంగలో తొక్కి సొసైటీ నిధులను పక్కదారి పట్టించిన బొక్కస్‌గావ్ పీఏసీఎస్ కార్యదర్శి ఎం.సతీష్ పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు తెలంగాణ సహకార సంఘాల చట్టం-1964 లోని సెక్షన్ 59 కింద శాఖాపరమైన విచారణ పూర్తయ్యేంత వరకు సతీష్ ను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా జాయింట్ రిజిస్ట్రార్, జిల్లా సహకార అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. అధికారుల కథనం ప్రకారం... బొక్కస్ గావ్ సొసైటీలో పెట్రోల్ బంక్ ప్రాజెక్ట్ ఏర్పాటు పేరుతో ఎలాంటి చట్టబద్ధమైన అనుమతులు, ఒప్పందాలు లేకుండా విజయవాడకు చెందిన మెస్సర్స్ దివ్య ఎంటర్‌ప్రైజెస్ సంస్థకు రూ.12 లక్షల నిధులను కార్యదర్శి అనధికారికంగా మళ్లించారు. "

సంగారెడ్డి, ఆగస్టు 19 (సిరి న్యూస్)

3






# పాలిటెక్నిక్ విలీనాన్ని రద్దు చేయాలి

- సిద్దిపేట ఉమెన్స్ పాలిటెక్నిక్ విద్యార్థుల ధర్నా
- బీఆర్ఎస్ విద్యార్థి విభాగం మద్దతు.. జీవో 97ను రద్దు చేయాలి

**సిద్దిపేట, ఆగస్టు 19 (సిరి న్యూస్):** పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట ఉమెన్స్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ధర్నా నిర్వహించారు. విద్యార్థుల ధర్నాకు బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను ఇతర శాఖల్లోకి విలీనం చేయడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాలిటెక్నిక్ విద్యాసంస్థలకు సుమారు ఏడు దశాబ్దాల సుదీర్ఘ చరిత్ర ఉందని, వేలాది మంది నిరుపేద విద్యార్థులు పాలిటెక్నిక్ విద్యను అభ్య సించి దేశ, విదేశాల్లోని వివిధ రంగాల్లో ఉన్నతస్థాయికి ఎదిగారని తెలిపారు. రాష్ట్రంలోని 59 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో దాదాపు 95 శాతం మంది నిరుపేద విద్యార్థులే నామమాత్రపు ఫీజు లతో నాణ్యమైన ఇంజనీరింగ్ స్థాయి విద్యను డిప్లొమా స్థాయిలో అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పటిష్టమైన ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను తెలంగాణ విద్యాచట్టం పరిధి నుంచి తొలగించి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్) చట్టం పరిధిలోకి తీసుకురావడం వల్ల పేద విద్యార్థులు పాలిటెక్నిక్ విద్యకు దూరమ య్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం ఎలాంటి ముందస్తు అభిప్రాయ సేకరణ చేపట్టకపోవడంతో పాటు స్పష్టమైన విధివిధానాలను వెల్లడించకపోవడం వల్ల ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు కూడా తమ భవిష్యత్‌పై అయోమయంలో ఉన్నారన్నారు. పాలిటెక్నిక్ విద్యావ్యవస్థ నిర్వీర్యానికి దారితీసే జీవో 97ను వెంటనే రద్దు చేయాలని, పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖలో విలీనం చేయాలన్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎఐసీటీఈ ప్రమాణాలకు అనుగుణంగా రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే, ఎస్‌బీటీఈటీ బోర్డు పర్యవేక్షణలో ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను కొనసాగించాలని కోరారు. పాలిటెక్నిక్ విద్యావ్యవస్థకు అండగా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నిరంతరం పోరాడుతుందని, ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని వ్యవస్థను యథాతథంగా కొనసాగించే వరకు ఉద్యమం ఆగదని హెచ్చరించారు.



# హరీష్ రావు హౌస్ అరెస్ట్‌ను ఖండించిన ఆదర్శ్ రెడ్డి

## టిమ్స్ ఆసుపత్రిని సందర్శించకుండా అడ్డుకోవడం ఎందుకు?



రామచంద్రపురం, ఆగస్టు 19 (సిరి న్యూస్) : సనత్‌నగర్ టిమ్స్ ఆసుపత్రిని సందర్శించేందుకు సిద్ధమైన మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీష్‌రావును హౌస్ అరెస్ట్ చేయడాన్ని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. టిమ్స్ ఆసుపత్రిని సందర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను అడ్డుకోవడం ఎందుకని హరీష్ రావు ప్రశ్నించారని ఆదర్శ్ రెడ్డి తెలిపారు. ఆసుపత్రిలోని వాస్తవాలు బయటపడతాయనే భయంతోనే హౌస్ అరెస్ట్‌లు చేస్తున్నారని హరీష్ రావు విమర్శించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు హరీష్ రావును కలిసి సంఘీభావం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లే తొందరలోనే సనత్‌నగర్ టిమ్స్ ఆసుపత్రిని హడావుడిగా ప్రారంభించారని ఆరోపించారు. ఆసుపత్రిలో పూర్తి స్థాయి సౌకర్యాలు లేకుండానే ప్రారంభించారని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# బొక్కస్ గావ్ సొసైటీలో.. అవినీతి లీలలు!

## సహకార సంఘం కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు

- సొసైటీ సొమ్ము వ్యక్తిగత ఖాతాలోకి బదిలీ
- రూ.12 లక్షల నిధుల మళ్లింపు..
- రూ.11 లక్షల విలువైన చెక్కుల బౌన్స్
- చర్యలు చేపట్టిన జిల్లా అధికారులు



**సంగారెడ్డి, ఆగస్టు 19 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం పరిధిలోని బొక్కస్ గావ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అడ్డగోలుగా సాగిన ఆర్థిక అక్రమాలు, నిధుల దుర్వినియోగం వెలుగులోకి వచ్చాయి. నియమ నిబంధనలను తుంగలో తొక్కి సొసైటీ నిధులను పక్కదారి పట్టించిన బొక్కస్‌గావ్ పీఏసీఎస్ కార్యదర్శి ఎం.సతీష్ పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు తెలంగాణ సహకార సంఘాల చట్టం-1964 లోని సెక్షన్ 59 కింద శాఖాపరమైన విచారణ పూర్తయ్యేంత వరకు సతీష్‌ను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా జాయింట్ రిజిస్ట్రార్, జిల్లా సహకార అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. అధికారుల కథనం ప్రకారం... బొక్కస్ గావ్ సొసైటీలో పెట్రోల్ బంక్ ప్రాజెక్ట్ ఏర్పాటు పేరుతో ఎలాంటి చట్టబద్ధమైన అనుమతులు, ఒప్పందాలు లేకుండా విజయవాడకు చెందిన మెస్సర్స్ దివ్య ఎంటర్‌ప్రైజెస్ సంస్థకు రూ.12 లక్షల నిధులను కార్యదర్శి అనధికారికంగా మళ్లించారు. దీనిపై తీవ్ర ఆర్థిక నిర్లక్ష్యం వహించడమే కాకుండా, సదరు సంస్థ ఇచ్చిన రూ.11 లక్షల విలువైన చెక్కులు సైతం బౌన్స్ అయ్యాయి. దీనికి తోడు సొసైటీకి చెందిన రూ.6.30 లక్షల నిధులను నిబంధనలకు విరుద్ధంగా కార్యదర్శి తన వ్యక్తిగత బ్యాంకు ఖాతాకు బదిలీ చేసుకొని లావాదేవీలు నడిపినట్లు విచారణలో తేలింది.

### దారి మళ్లిన నిధులు...

2020-21 సంవత్సరంలో సూతిలీ, దారం సరఫరా కోసం కేటాయించిన రూ.1.50 లక్షల వ్యయాన్ని కూడా దుర్వినియోగం చేసి, దానికి సంబంధించిన లెక్కలు చూపడంలో కార్యదర్శి పూర్తిగా విఫలమయ్యారు. సరఫరాదారుల వోచర్లలో పేర్లు తారుమారు చేయడం చెల్లుబాటయ్యే జీఎస్టీ ఇన్ వాయిస్‌లు లేకపోవడం, నగదు గ్రహీత రసీదులు సరిగా లేకపోవడం వంటి భారీ అక్రమాలకు పాల్పడ్డారు. చివరికి ఒకే వోచర్ పై వేర్వేరు తేదీల్లో క్లెయిమ్‌లు సృష్టించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. నిధులు మళ్లించిన సంస్థకు కనీసం కార్యాలయ అడ్రస్ కూడా లేకపోవడం గమనార్హం. ఈ వ్యవహారంపై నారాయణఖేడ్ డివిజన్ సబ్‌కలెక్టర్ ప్రాథమిక విచారణ జరిపి నివేదిక ఇచ్చారు. దీనిపై గతంలో ఇచ్చిన షోకాజ్ నోటీసుకు కార్యదర్శి సతీష్ ఇచ్చిన సమాధానం ఏమాత్రం సంతృప్తికరంగా లేకపోవడంతో ఉన్నతాధికారులు సస్పెన్షన్ చర్యలు తీసుకున్నారు. సస్పెన్షన్ కాలంలో ఆయనపై కఠిన ఆంక్షలు విధించారు. ఉన్నతాధికారుల వ్రాతపూర్వక అనుమతి లేకుండా సొసైటీ ప్రాంగణంలోకి అడుగుపెట్టరాదని, రోజువారీ పరిపాలనలో జోక్యం చేసుకోకూడదని స్పష్టం చేశారు. రికార్డులు, ఆన్‌లైన్ పోర్టల్‌లను ముట్టుకోవద్దని, పూర్తి బాధ్యతలను వెంటనే మరొకరికి అప్పగించాలని ఆదేశించారు. గల్లంతైన నిధులు, చెల్లని చెక్కుల రికవరీ కోసం శాఖాపరమైన చట్టబద్ధ విచారణను మరింత వేగవంతం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.



# జహీరాబాద్ రూరల్, టౌన్ పోలీస్ స్టేషన్లు తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

జహీరాబాద్, ఆగస్టు 19 (సిరి న్యూస్) : వార్షిక తనిఖీలలో భాగంగా బుధవారం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ జహీరాబాద్ రూరల్ పోలీసు స్టేషన్, టౌన్ సర్కిల్ కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, డీఎస్పీతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది కిట్ ఆర్టికల్స్, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డుల నిర్వహణను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనపరచుకున్న లేదా కేసులకు సంబంధించిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనానికి సంబంధిత క్రైమ్ నెంబర్ రాయాలని, కేసు సంబంధిత ఆస్తులను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని, మిస్సింగ్ కేసులు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. డ్యూటీ పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. జహీరాబాద్ ప్రాంతం ఇతర రాష్ట్రాలతో సరిహద్దును కలిగి ఉండటం వలన అక్రమ రవాణ జరగడానికి అవకాశం ఎక్కువ అని, రాష్ట్ర సరిహద్దులలో నిఘా కట్టుదిట్టం చేయాలని, నాకబంధి నిర్వహిస్తూ, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని అధికారులకు సూచించారు. ఈ వార్షిక తనిఖీల సందర్భంగా జిల్లా ఎస్పీ వెంబడి జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి, సర్కిల్ ఎస్ఐ లు ఉన్నారు.



# సంగారెడ్డి డీసీసీ అధ్యక్షుడి ఎంపికపై కాంగ్రెస్‌లో కసరత్తు

## పటాన్‌చెరులో కాంగ్రెస్ శ్రేణుల నుంచి అభిప్రాయాలు సేకరించిన పరిశీలకులు



రామచంద్రపురం, ఆగస్టు 19 (సిరి న్యూస్) : సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడి నియామక ప్రక్రియలో భాగంగా పటాన్‌చెరులో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ పరిశీలకులు దీపక్ రాథోడ్, టీపీసీసీ పరిశీలకులు రియాజ్, నెరేళ్ల శారద హాజరై పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, ముఖ్య కార్యకర్తల నుంచి డీసీసీ అధ్యక్షుడి ఎంపికపై అభిప్రాయాలను సేకరించారు. పార్టీ బలోపేతం, జిల్లా అధ్యక్షుడి ఎంపిక తదితర అంశాలపై నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిశీలకులు తెలుసుకున్నారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై కూడా వివరాలు సేకరించారు. కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ నీలం మధు, సంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు సుధా శ్రీనివాస్ గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం తదితరులు పాల్గొన్నారు.





# మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణకు హరీష్ రావు పరామర్శ

## రాగం సుజాత యాదవ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి

రామచంద్రపురం, ఆగస్టు 19 (సిరి న్యూస్) : మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీష్ రావు మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణను, మాజీ మహిళా సంక్షేమ బోర్డు చైర్‌పర్సన్ రాగం సుజాత యాదవ్ కుటుంబాన్ని పరామర్శించారు. కార్డియాక్ సమస్యతో చికిత్స పొందుతున్న మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ నివాసానికి వెళ్లిన హరీష్‌రావు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి హరీష్ రావుతో పాటు ఉన్నారు. అనంతరం లింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌ను హరీష్ రావు పరామర్శించారు. ఇటీవల ఆయన సతీమణి, మాజీ మహిళా సంక్షేమ బోర్డు చైర్‌పర్సన్ రాగం సుజాత యాదవ్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సుజాత యాదవ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.





# నరసింహ రెడ్డి సేవలు మరువరానివి

## ఆయన మృతి మండలానికి తీరని లోటు – మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

**రామాయంపేట, (నిజాంపేట) ఆగస్టు 19 (సిరి న్యూస్)** నిజాంపేట మండల లోని చల్మెడ మాజీ సర్పంచ్ చప్పెట నరసింహారెడ్డి మృతి చెందిన సంఘ టన తెలిసిందే! ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి బుధవారం చల్మెడ గ్రామానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కూతుళ్లు వెన్నెల మానసలకు నేనున్నానంటూ మనోధైర్యం కల్పించా రు.మండలంలో మంచి నాయకున్ని కోల్పోయామని, గత ప్రభుత్వంలో ఉన్నప్పుడు రాజకీయపరంగా ఆయన నాకు మంచి మిత్రుడని, ఆయన గ్రామానికి అందించిన సేవలను కొనియాడారు. తాను చేసిన సేవలను ప్రజలు మరిచిపోలేరని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం, ఉపసర్పంచ్ ఆకుల మహేందర్, చప్పెట ముత్యం రెడ్డి, బాజా రమేష్, మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్‌పాల్గొ న్నారు.

### కాట్రియాల గ్రామంలో మృతుని కుటుంబానికి పరామర్శ

రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి పర్యటించారు. కాట్రియాల గ్రామానికి చెందిన మైలారం వెంకటయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. మైలారం వెంకటయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నిరుపేద కుటుంబం కావడంతో వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైలారం శ్యామ్ , ఉప సర్పంచ్ బాబు నాయక్, సాయి రెడ్డి, శ్రీశైలం రెడ్డి, బిక్షపతి,శ్రీకాంత్ సాగర్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

